


RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM



**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0



ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :294 సంపాదకులు: కలిచేటి వెంకయ్య ఆదివారం 20 సెప్టెంబర్ 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad


# బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్‌స్థానం మరింత బలోపేతం!



- బ్రిక్స్ సదస్సు నిర్వహణలో భారత దౌత్యంపై డైరెక్టస్ ప్రత్యేక నివేదిక
- పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించడంతో భారత వాదనలకు లభించిన మద్దతు
- క్వాడ్‌లో ఉంటూనే బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు 'డైరెక్టస్' ప్రస్తావన
- అమెరికాతో సంబంధాలు కొనసాగిస్తూ రష్యాతో భాగస్వామ్యం కీలకమని వ్యాఖ్య
- భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. భారత్ తన భద్రతకు సంబంధించిన అంశాలను ప్రస్తావించిందని వెల్లడి

**న్యూఢిల్లీ:**న్యూఢిల్లీ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు తర్వాత అంతర్జాతీయ వేదికపై భారత్‌కు దౌత్యపరమైన ప్రాధాన్యం మరింత స్పష్టమైందని 'డైరెక్టస్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా 2025 పహల్గామ్ ఉగ్రదాడిని బ్రిక్స్ న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో తీవ్రంగా ఖండించడం, సరిహద్దు దాటి ఉగ్రవాదుల కదలికలు, ఉగ్రవాదానికి నిధులు, సురక్షిత స్థావరాలకు వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరి మిగతా 2లో...



# కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

- హుబ్బళ్లి పర్యటనలో అస్వస్థతకు గురైన అమిత్ షా
- మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు
- వైద్యుల సూచన మేరకు హోటల్‌లోనే విశ్రాంతి
- ఆయన స్థానంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**సింధూరదర్శిని:** కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. హుబ్బళ్లిలోని కేఎల్‌ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్‌ఈ మిగతా 2లో...

# అక్టోబర్ 1న కరవు మండలాలను అధికారికంగా ప్రకటించండి

- రాష్ట్రవ్యాప్తంగా 513 మండలాల్లో కరవు ఛాయలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా
- పంట నష్టాన్ని నివారించి, సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగును ప్రోత్సహించాలని సూచన
- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, విశాఖపై ప్రత్యేక కార్యాచరణకు ఆదేశం
- ఎల్‌నినో ప్రభావంతో ఉద్యాన పంటల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని నిర్దేశం
- రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి సింధూరదర్శిని:**

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి, అక్టోబర్ 1న కరవు మండలాలను అధికారికంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడా పంట నష్టం జరగకుండా, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కరవు పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ–ఉద్యాన పంటల పరిస్థితి, రైతుల ఇబ్బందులు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై శనివారం తన క్యాంపు కార్యాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కరువు మండలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, శాస్త్రీయంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. మిగతా 2లో...

# మోదీ, గడ్కరీలకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

- కొప్పర్తి-కడప బైపాస్ రహదారికి రూ. 304 కోట్లు కేటాయించిన కేంద్రం
- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోందన్న పవన్ కల్యాణ్
- ఈ ప్రాజెక్టు కారణంగా రాయలసీమలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని వెల్లడి




**అమరావతి సింధూరదర్శిని:**

కడప జిల్లాలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ ను కడప బైపాస్‌తో అనుసంధానించే నూతన రహదారి నిర్మాణ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ ప్రాజెక్టు మంజూరుతో పాటు రూ. 304.44 కోట్ల నిధులను కేటాయించినట్లు కేంద్ర రహదారులు, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా మిగతా 2లో...

# రాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- విజయవాడలో ఘనంగా మహాకవి బోయి భీమన్న జయంతి ఉత్సవాలు
- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ
- అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత భూసురపల్లి వెంకటేశ్వర్లుకు 'బోయి భీమన్న అవార్డు-2026' ప్రదానం.
- రూ. 2 లక్షల పారితోషికం అందజేసిన మంత్రి దుర్గేష్
- అర్హులైన కళాకారులందరికీ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే ఐడీ కార్డులు అందిస్తాం
- రాజమహేంద్రవరం తెలుగు వర్సిటీకి 'బోయి భీమన్న కళాపీఠం' తరలింపుకు చర్యలు: మంత్రి కందుల దుర్గేష్




**విజయవాడ సింధూరదర్శిని:**
ఏపీలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శనివారం మహాకవి, పద్మభూషణ్ బోయి భీమన్న జయంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కలెక్టరేట్‌కు విచ్చేసిన మంత్రివర్యులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమ ప్రారంభంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోయి భీమన్న జీవిత ఛాయాచిత్రమాలికను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. అనంతరం వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి, మిగతా 2లో...

# 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- నూతన పెన్షన్ల దరఖాస్తుల పరిశీలనలో చేతివాటానికి తావివ్వొద్దు
- చేనేతల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు
- అక్రమ వసూళ్లకు పాల్పడిన శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన ఇద్దరు ఉద్యోగులపై మంత్రి సవిత ఆగ్రహం
- తక్షణమే సస్పెన్షన్ చేయాలని ఆదేశం
- మంత్రి సవిత ఆదేశాల మేరకు రమణారెడ్డి, శీనా నాయక్ సస్పెన్షన్



వివరాలు 2 లో



# ప్రతి పాము కాటు ప్రాణాంతకం కాదు

అప్రమత్తత..సత్వర చికిత్స

గోడపత్రిక ను ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

వివరాలు 2 లో

# బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్‌స్థానం మరింత బలోపేతం!

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవడం భారత్ చాలాకాలంగా ప్రస్తావిస్తున్న అంశాలకు మద్దతు లభించినట్లయిందని తెలిపింది. పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నేరపూరితమైనదిగా, సమర్థించలేనిదిగా పేర్కొన్నాయి. ఉగ్రవాద చర్యలకు పాల్పడినవారితో పాటు వారికి మద్దతు ఇచ్చేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిక్లరేషన్ స్పష్టం చేసింది. అయితే డిక్లరేషన్‌లో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ అంశాన్ని దాచాల్సిన అవసరం లేదని, అదే సమయంలో అతిగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని 'డైరెక్టస్' పేర్కొంది. వివిధ భౌగోళిక, రాజకీయ ప్రయోజనాలు ఉన్న దేశాలు కలిసి ఉగ్రవాదంపై ఇలాంటి భాషను అంగీకరించడం భారత్‌కు దౌత్యపరంగా ముఖ్యమైన పరిణామమని విశ్లేషించింది. ఉగ్రవాదాన్ని కేవలం దాడి చేసిన వ్యక్తితో మాత్రమే పరిమితం చేయలేమని నివేదిక పేర్కొంది. ఆయుధాలు, శిక్షణ, నిధులు, సమాచార వ్యవస్థలు, నియామక నెట్‌వర్క్‌లు, సురక్షిత ప్రాంతాల వంటి మొత్తం వ్యవస్థపై చర్యలు అవసరమని తెలిపింది. ఈ అంశాలపై బ్రిక్స్ డిక్లరేషన్‌లో వచ్చిన ప్రస్తావన ప్రాధాన్యమైనదని పేర్కొంది. అదే సమయంలో భారత్ అనుసరిస్తున్న బహుముఖ విదేశాంగ విధానాన్ని కూడా నివేదిక ప్రస్తావించింది. అమెరికాతో సంబంధాలను విస్తరిస్తూనే రష్యాతో భాగస్వామ్యాన్ని భారత్ కొనసాగిస్తోంది. క్వాడ్‌లో సభ్యత్వంతో పాటు బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తోంది. చైనాతో విభేదాలు ఉన్నప్పటికీ.. జాతీయ ప్రయోజనాలకు అవసరమైన చోట ఆ దేశంతో చర్చలు కొనసాగిస్తోంది. వివిధ దేశాల మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. భారత్ తన భద్రతకు సంబంధించిన అంశాలను బ్రిక్స్ వంటి వేదికపై చర్చకు తీసుకురాగలిగిందని 'డైరెక్టస్' విశ్లేషించింది. దీనివల్ల ఏ ఒక్క భౌగోళిక రాజకీయ కూటమిపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే దేశంగా భారత్ తన దౌత్యపరమైన స్థాయిని మరింత స్పష్టంగా చూపించిందని నివేదిక పేర్కొంది.

# కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

(మొదటిపేజీ తరువాయి)

హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

# ప్రతి పాము కాటు ప్రాణాంతకం కాదు

### అప్రమత్తత..సత్వర చికిత్స
### గోడపత్రిక ను ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
### తగ్గుతున్న మరణాలు
### 108 అంబులెన్సుల ద్వారా కూడా చికిత్స
### గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రతి పాము కాటు ప్రాణాంతకం కాదని వైద్య, ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. ప్రపంచంలో 3500 జాతుల పాములున్నాయని, వీటిలో కొన్ని జాతులు మాత్రమే విషపూరితమైనవని తెలిపింది. రాష్ట్రంలో తాచు పాము, రక్త పింజర, కట్ల పాము విషపూరితమైనవని తెలిపింది. ప్రకృతి సమతుల్యతలో పాములు కూడా ఒక భాగమని, ఆత్మ రక్షణకు తప్ప మనుషులపై పాములు దాడి చేయవని పేర్కొంది. సరైన జాగ్రత్తలు తీసుకుంటే పాములు పరిసరాలకు రావని తెలిపింది. సెప్టెంబర్ 19 మంచి 25వ తేదీ వరకు అంతర్జాతీయ పాముకాటు అవగాహన దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారంనాడు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చక్రధర్ బాబు, నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అర్జునరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని స్థాయిల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో పాముకాటు విరుగుడు మందు అందుబాటులో ఉందన్నారు. పాటు కాటు విరుగుడుకు సంబంధించి వైద్య సేవల్ని బాధితులకు మరింత చేరువ చేసేందుకు 108 వాహనాల్లోనూ మందును అందుబాటులో ఉంచామన్నారు. ఈ సేవల ద్వారా 9 మందికి తక్షణ వైద్య సాయాన్ని అందించి ప్రాణాల ముప్పు నుంచి కాపాడామని మంత్రి తెలిపారు.

**నిద్రిస్తున్న సమయంలో పాముకాటు.. వెంటనే 108కు సమాచారం**

బాపట్ల జిల్లా చీరాల మండలం బర్లవారిపాలెం గ్రామానికి చెందిన 40 ఏళ్ల వెంకయ్య నిద్రిస్తున్న సమయంలో రాత్రి 8 గంటల ప్రాంతంలో పాముకాటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే 108కు సమాచారం ఇచ్చారు. అత్యవసర వైద్య సిబ్బంది అక్కడికి చేరుకుని పరీక్షించగా ఎడమ కాలికి చీలమండపైభాగంలో కాటు గుర్తించారు. ఆ సమయంలో ఆయన స్పృహలోనే ఉన్నారు. రక్తపోటు 110/80, గుండె కొట్టుకునే వేగం నిమిషానికి 80, శ్వాస వేగం 16, రక్తంలో ఆక్సిజన్ స్థాయి 98 శాతంగా ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితిని అంచనా వేసి తదుపరి వైద్యం కోసం తగిన వైద్య కేంద్రానికి తరలించారు. ఈ ఇద్దరు బాధితుల ఆరోగ్య పరిస్థితిని ప్రభుత్వం తరువాత తెలుసుకోగా ప్రస్తుతం ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.

**ఈ జాగ్రత్తలు పాటిస్తే..**

పాము కరిస్తే బాధితుడిని ప్రశాంతంగా ఉంచి, కరిచిన అవయవాన్ని కదలకుండా ఉంచాలి. ఉంగరాలు, గాజులు, కడియాలు వంటి బిగుతైన వస్తువులను తొలగించి, ఆలస్యం చేయకుండా సమీప వైద్య కేంద్రానికి తీసుకెళ్లాలి. గాయాన్ని కోయడం, విషాన్ని నోటితో పీల్చడం, గట్టిగా తాడుతో కట్టడం, స్వయంగా మందులు లేదా మూలికలు వేయడం చేయకూడదు.

రాత్రివేళ బయటకు వెళ్లేటప్పుడు టార్చ్ ఉపయోగించడం, చెప్పులు ధరించడం, నేలపై నిద్రించకుండా జాగ్రత్తలు తీసుకోవడం, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పాము కాటు ప్రమాదాన్ని తగ్గించవచ్చని శాఖ సూచించింది. పాము కనిపిస్తే దాన్ని పట్టుకునేందుకు ప్రయత్నించకుండా గుర్తింపు పొందిన పాము రక్షకుల సహాయం తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ పేర్కొంది.

# అక్టోబర్ 1న కరవు మండలాలను అధికారికంగా ప్రకటించండి

(మొదటిపేజీ తరువాయి)

వర్షపాతం, పంటల సాగు, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, ఉపగ్రహ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి ఆరు కీలక అంశాలను సమగ్రంగా విశ్లేషించి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

**513 మండలాల్లో కరవు ఛాయలు**

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనాల ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వీటిలో 268 మండలాల్లో తీవ్రమైన వర్షాభావం, 245 మండలాల్లో మోస్తరు వర్షాభావం నెలకొందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని, జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు పంట, దిగుబడి నష్టాన్ని అంచనా వేస్తాయని చెప్పారు. ఈ నివేదికలను కలెక్టర్లు సెప్టెంబర్ 24లోగా రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సెప్టెంబర్ 29న జరిగే రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనలను పరిశీలించి, తుది జాబితాను సిద్ధం చేస్తామని అధికారులు వెల్లడించారు.

**ఉద్యాన పంటల రక్షణ, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత**

వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావం వల్ల ఉద్యాన పంటలు ప్రమాదంలో ఉన్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 రైతు భరోసా కేంద్రాల పరిధిలోని పంటలు 'హై రిస్క్' కేటగిరీలో ఉన్నాయని, సుమారు 17,916 హెక్టార్లలో నారింజ, బత్తాయి, మామిడి, మిరప, ఉల్లి వంటి పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు.

దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఉద్యాన పంటలను కాపాడేందుకు ఇప్పటికే రూ.190కోట్లు కేటాయించా మని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్) వైపు రైతులను ప్రోత్సహించాలని నిర్దేశించారు. ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (ఏపీఎంఐపీ) సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రైతులకు అందుబాటులోకి తేవడాన్ని ప్రశంసించారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి.. విశాఖకు కార్యాచరణ**

రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతంలోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల దేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బోర్లపై ఆధారపడిన ప్రాంతాల్లో అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం నగరంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే పక్కా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో తక్షణమే అత్యవసర సమావేశం నిర్వహించి తాగునీటి సరఫరా పనులను వేగవంతం చేయాలన్నారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లను యుద్ధప్రాతిపదికన నింపేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని, మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ ప్యాకేజీ-8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం విశాఖ నగరానికి మరో రెండు నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు.

# రాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటిపేజీ తరువాయి)




బోయి భీమన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వేడుకలో భాగంగా లో గుంటూరు జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత, సాహితీవేత్త భూసురపల్లి వెంకటేశ్వర్లుని 'బోయి భీమన్న అవార్డు-2026'తో పురస్కరించారు. ఆయనకు జ్ఞాపిక, శాలువాతో పాటు రూ. 2,00,000 నగదు పారితోషికం చెక్కును మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "మహాకవి బోయి భీమన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన రచనల ద్వారా అమరుడయ్యారు, ప్రాతఃస్మరణీయుడిగా నిలిచారు. ఆయన కవితాధోరణికి, ఉదాత్త భావజాలానికి నిజమైన అర్థాంగి, సర్వస్వం ఆయన సతీమణి హైమావతి. భీమన్న రచనలు సమాజంలో ఎంతో స్పృహను, చైతన్యాన్ని రగిలించాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి పూర్తిగా కట్టుబడి ఉంది. నేటి తరానికి మహామహుల రచనలను అందించి సామాజిక వికాసానికి దోహదపడతాం. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లతో చర్చించి, ప్రస్తుతం తెలంగాణలో ఉన్న భీమన్న కళాపీఠాన్ని ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంలో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటాం. సాంస్కృతిక శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్ ఎస్ రావత్ తో మాట్లాడి అర్హులైన ప్రతి కళాకారునికి గుర్తింపు కార్డులు ఇప్పిస్తాం అన్నారు.. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ పనితీరును శ్రీకృష్ణదేవరాయల భువనవిజయంలోని అష్టదిగ్గజాలతో పోల్చవచ్చని మంత్రి దుర్గేష్ చమత్కరించారు. బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి మాట్లాడుతూ.. భీమన్న జయంతి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రి దుర్గేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి దుర్గేష్ ప్రసంగ శైలిని, వాగ్ధాటిని ఈ సందర్భంగా ఆమె ప్రశంసించారు. రాష్ట్ర నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. బోయి భీమన్న గొప్ప సామాజిక రచయిత అని, సమాజ శ్రేయస్సు కోరిన ఆయన సాహిత్యాన్ని ప్రతి ఒక్కరూ చదివి ఆవగాహన చేసుకోవాలని సూచించారు. అవార్డు గ్రహీత భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశ్వనాథ సత్యనారాయణ, గుర్రం జాషువా, బోయి భీమన్నలను త్రిమూర్తులుగా, మహాకవులుగా కీర్తించారు. ఈ ముగ్గురూ పద్మ పురస్కారాలు పొందారని గుర్తుచేశారు. కవితా ప్రపంచాన్ని ఏలిన భీమన్న పేరిట తనకు అవార్డు రావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. భీమన్న సతీమణి హైమావతి కృషి వల్లే ఆయనకు ఈ గౌరవం ప్రతీ ఏటా దక్కుతోందని పేర్కొన్నారు. మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షులు పూల త్రివిక్రమరావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు తర్వాత అంతటి కష్టపడే మనస్తత్వం ఉన్న వ్యక్తి మంత్రి కందుల దుర్గేష్ అని కొనియాడారు. సాహిత్యంలో అన్ని ప్రక్రియల్లోనూ రచనలు చేసి నైతిక, సామాజిక విలువలు పెంచిన బోయి భీమన్న కళాపీఠాన్ని ఏపీకి తీసుకువచ్చి, ఆయన సాహిత్యాన్ని పుస్తక రూపంలో ముద్రించాలని కోరారు. సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ సాంస్కృతిక పునరుజ్జీవనం వచ్చిందంటే అది మంత్రి దుర్గేష్ చొరవే అని కొనియాడారు.

భీమన్న రాసిన 'పాలేరు', 'గూడు కాలిపోతుంది' వంటి రచనలు దళితుల జీవితాల్లో వెలుగులు నింపి చైతన్యపరిచాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, అధికార భాషా సంఘం అధ్యక్షులు పూల త్రివిక్రమరావు, బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, వారి కుటుంబ సభ్యులు, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, అధికారులు సుమన్, శ్రీనివాస్, పలువురు ప్రముఖ రచయితలు, కవులు మరియు కళాకారులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు: రాష్ట్ర మంత్రి సవిత

అమరావతి/శ్రీసత్యసాయి, సింధూరదర్శిని: 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేయడమే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఎటువంటి అక్రమాలు, అవినీతి తావులేకుండా అర్హులైన నేతన్నలందరికీ పెన్షన్లు అందజేసేలా దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఈ నేపథ్యంలో నేతన్నల దరఖాస్తుల పరిశీలనలో జరుగుతున్న చేతివాటంపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో సదుద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు చేనేతలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్న లక్ష్యాన్ని నీరు గార్చుతున్న అధికారులపై కొరడా ఝుళిపించారు. దరఖాస్తుల పరిశీలన పేరుతో పచ్చనోట్లకు కక్కుర్తిపడిన ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, నేతన్నల సేవలో పథకంపై అమలు తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. నూతన పెన్షన్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి...వాటి పరిశీలిన గురించి ఆరా తీశారు. నూతన పెన్షన్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 16,521 దరఖాస్తులు వచ్చినట్లు ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియా తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటింటికీ వెళ్లి



అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 84వేలకుపైగా చేనేతలకు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు.

**అర్హులందరికీ పెన్షన్లు ఇస్తాం**

శ్రీసత్యసాయి, అనంతపురం సహా పలు జిల్లాల్లో దరఖాస్తు దారుల నుంచి అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు తెలిసిందని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. చేనేతలందరికీ ఆర్థిక మేలు కలుగజేయాలన్నది సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. ఉచిత విద్యుత్, నేతన్నల సేవలో పథకం సహా పలు పథకాలను ఇటీవల ప్రారంభించారన్నారు. ఇపుడు 50ఏళ్లు నిండిన చేనేతలకు నూతన పెన్షన్లు అందజేయాలని నిర్ణయించారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎంతో సదుద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నీరుగార్చేలా కొందరు ఉద్యోగులు అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులొస్తున్నాయని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. అర్హులైన ప్రతి నేతన్నకూ పెన్షన్ అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఎటువంటి అపోహాలకు నేతన్నలు గురికావొద్దని, ఎవ్వరికీ రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరంలేదని చేనేతలకు తెలిపారు. అర్హత ఉంటే ప్రభుత్వమే పెన్షన్ అందజేస్తుందని మంత్రి సవిత తెలిపారు.

**ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్**

శ్రీసత్యసాయి జిల్లాలో ఇద్దరు ఉద్యోగులు దరఖాస్తుల పరిశీలిన సమయంలో చేనేతల నుంచి పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసిందని మంత్రి సవిత మండిపడ్డారు. తాము ఇచ్చే అనుమతులతోనే పెన్షన్లు వస్తాయంటూ డీవో రమణారరెడ్డి. ఏడీవో శీనా నాయక్ నేతన్నల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి గండికొడుతున్న ఆ ఇద్దరు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియాను ఆదేశించారు. చేనేతల నుంచి వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని మంత్రి సవిత హెచ్చరించారు. అర్హులను గుర్తించే సర్వేలో రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాల్లో పర్యటించి స్వయంగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. మంత్రి ఆదేశాల మేరకు ఆ ఇద్దరు ఉద్యోగులనూ తొలగిస్తూ కమిషనర్ రేఖారాణి ఉత్తర్వులు జారీచేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులు పాల్గొన్నారు.

# మోదీ, గడ్కరీలకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కళ్యాణ్

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధానమంత్రి మోదీకి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర మౌలిక వసతుల కల్పనకు, పారిశ్రామిక పురోగతికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం అభినందనీయమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో కొప్పర్తి అత్యంత కీలకమైన నోడ్‌గా ఉందన్న ఆయన... కొత్తగా నిర్మించే అనుసంధాన రహదారి అందుబాటులోకి వస్తే పారిశ్రామిక సరుకు రవాణా మరింత వేగవంతం, సులభతరం అవుతుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఫలితంగా రాయలసీమ ప్రాంతంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడటంతో పాటు, భారీ స్థాయిలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, వాణిజ్య కార్యకలాపాలు పెరిగి రాయలసీమ ముఖచిత్రం మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఎస్.కె.ఆర్‌లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

గూడూరు (సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; ఎస్.కె.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక అవగాహన పారిశుధ్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రామ్ ప్రసాద్ నాయకత్వం వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఎస్. ఏ.ఎస్. ఏ. కో-ఆర్డినేటర్ డా. ఎ. వి. ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యం మేధో వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ ,సిబ్బంది , విద్యార్థులు కలిసి కళాశాల క్యాంపస్ లో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుధ్య పనులు చేపట్టారు. విద్యార్థులు తమ తరగతి గదులను, ప్రయోగశాలలను శుభ్రం చేశారు, జెకెసి ల్యాబ్లో విద్యార్థులు ఇ-వ్యర్థాలను నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో, పరిసరాల పరిశుభ్రతను నిరంతరం కాపాడుకుంటామని మరియు "స్వచ్ఛ ఆంధ్ర" లక్ష్య సాధనకు కృషి చేస్తామని కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులందరూ కలిసి "స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ" చేశారు.

## సాంస్కృతిక చరిత్ర విభాగ అధ్యక్షుడిగా డాక్టర్ గోవిందు సురేంద్ర



గూడూరు( సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; 45వ దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ మహాసభల్లో సాంస్కృతిక చరిత్ర విభాగానికి అధ్యక్షుడిగా ఎన్నికైన గూడూరు లోని ఎస్.కె.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ గోవిందు సురేంద్రకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నవంబర్ నెలలో తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో జరగనున్న 45వ దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ మహాసభలకు సాంస్కృతిక చరిత్ర విభాగ అధ్యక్షుడిగా డాక్టర్ గోవిందు సురేంద్రకు ఆహ్వానం అందిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ గోవిందు సురేంద్ర జిల్లాలోని పలు చారిత్రక అంశాలపై విశేష పరిశోధనలు చేస్తూ, విద్యార్థుల్లో చరిత్ర పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ చరిత్ర బోధనలో తన ప్రతిభను చాటుకుంటున్నారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఇప్పటికే అనేక పరిశోధనా వ్యాసాలను రచించి, చారిత్రక పరిశోధనా రంగానికి విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రాంప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కిరణ్మయి, డాక్టర్ యశోద, డాక్టర్ కె. లావణ్య, వి.వి.రమణారెడ్డి, ఏ.వి ప్రసాద్, అధ్యాపకేతర సిబ్బంది వినయ్, గోపాల్, జనార్దన్, శైలజ , సిబ్బంది అభినందించారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

**కస్తూరిబాయి కళాక్షేత్రంలో "వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ - ఎంఎస్ఎంఈ గ్రోత్ వర్క్‌షాప్**

**ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉత్పత్తి, మార్కెటింగ్, రుణాలు, డిజిటల్ సేవలపై అవగాహన**

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



నెల్లూరు(సింధూరదర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరుజిల్లా; జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన నెల్లూరులోని శ్రీకస్తూరిబాయి కళాక్షేత్రంలో "వన్ ఫ్యామిలీ -వన్ ఎంటర్‌ప్రెన్యూర్ - ఎంఎస్ఎంఈ గ్రోత్ వర్క్‌షాప్" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, ఏపీఐఐసీ, డీఆర్‌డీఏ, మెప్మా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీఎంఐపీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈవర్క్‌షాప్‌లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపయోగపడే విధంగా వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఉత్పత్తి విధానాలు, మార్కెటింగ్ అవకాశాలు, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, డిజిటల్ సేవలు తదితర అంశాలపై నిపుణులతో సెమినార్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందించేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయడంతో పాటు వివిధ శాఖలు, సంస్థలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తద్వారా పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించాలనుకునే వారికి అవసరమైన సమాచారం ఒకే వేదికపై అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌ను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈలు, స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# పారదర్శకంగా పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

**జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు**




నెల్లూరు (సింధూరదర్శిని)19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసులను పారదర్శకంగా పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని నెల్లూరు, ఆత్మకూరు, కావలి, గూడూరు డివిజన్లవారీగా నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జాయింట్ కలెక్టర్ కూలంకషంగా చర్చించారు. ప్రతి కేసు వివరాలను ఆయా డివిజన్ల డిఎస్పీలతో చర్చించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేసు నమోదైన వెంటనే ప్రాథమికంగా విచారణ చేపట్టి, చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. న్యాయపరంగా సహాయం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులను రాజకీయాలు, పార్టీలకతీతంగా పారదర్శకంగా నమోదు చేయాలని, ఎటువంటి అక్రమ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులందరికీ సత్వర న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కోలాహలంగా వినాయక చవితి ఉత్సవాలు



గూడూరు (సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ లో ఉన్న మాతమ్మ దేవస్థానం వద్ద గత ఐదు రోజులుగా జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలు శనివారం తో ముగిసాయి. గణనాథునికి విశేష అలంకరణ ఏర్పాటు చేసి తీన్మార్ బ్యాండ్ కోలాట నూత్యలతో నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## క్షేత్రస్థాయిలో సమస్యలకు పరిష్కారం చూపాలి

**- కమిషనర్ వై ఓ.నందన్ -**



నెల్లూరు( సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న సమస్యకు క్షేత్రస్థాయిలో పరిష్కారం అందించేందుకు స్థానిక 39 వ డివిజన్ నంది తోట వీధిలో అధికారులతో కలిసి శనివారం పర్యటించారు.అర్జీదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం అందించి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. స్థానికంగా ఉన్న డ్రైను కాలువలలో పూడికతీత, వ్యర్థాలు తొలగింపు పనులను క్రమం తప్పకుండా నిర్వహించేలా పర్యవేక్షించాలని శానిటేషన్ విభాగం అధికారులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ వార్డు సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**బయోగ్యాస్, సీ అండ్ డీ ప్లాంట్లను సమర్థవంతంగా వినియోగించాలి**

**సీ అండ్ డీ వ్యర్థాలతో తయారైన ఉత్పత్తులను జీవీఎంసీ పనుల్లో ఉపయోగించాలి**

**రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ**



విశాఖపట్నం సింధూర దర్శిని

విశాఖపట్నం నగరంలో ఉత్పత్తయ్యే వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహిస్తూ, వాటిని ఉపయోగకరమైన వనరులుగా మార్చేందుకు కాపులుప్పాడలో ఏర్పాటు చేసిన ప్లాంట్లను సమర్థవంతంగా వినియోగించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. శనివారం కాపులుప్పాడ డంపింగ్ యార్డులోని బయోగ్యాస్ ప్లాంట్, నిర్మాణ-కూల్చివేత (సీ అండ్ డీ) వ్యర్థాల శుద్ధి ప్లాంట్‌ను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. ప్లాంట్ల సామర్థ్యం, వ్యర్థాల సేకరణ, శుద్ధి ప్రక్రియ, ఉత్పత్తి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నగరంలో ఉత్పత్తయ్యే తడి వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేసి బయోగ్యాస్ ప్లాంట్‌కు తరలించే వ్యవస్థను మరింత పటిష్టం చేయాలన్నారు. హోటళ్లు, మార్కెట్లు, ఫంక్షన్ హాళ్లు, వాణిజ్య సంస్థలు తదితర ప్రాంతాల నుంచి తడి వ్యర్థాలు నిరంతరాయంగా ప్లాంట్‌కు చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యర్థాల నుంచి బయోగ్యాస్, విద్యుత్, సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని సమర్థవంతంగా చేపట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థాల నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. అదేవిధంగా నగరంలో ఉత్పత్తయ్యే నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను రోడ్ల పక్కన, కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో పారవేయకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వాటిని సీ అండ్ డీ ప్లాంట్‌కు తరలించి శాస్త్రీయంగా శుద్ధి చేసే విధంగా సమగ్ర వ్యవస్థను అమలు చేయాలన్నారు. ప్లాంట్ల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి, నిర్దేశిత సామర్థ్యంతో పనిచేసేలా సంబంధిత విభాగాలు సమన్వయంతో వ్యవహరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌కు సూచించారు. అనంతరం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి. సంపత్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్‌కుమార్ రెడ్డి కలసి సీ అండ్ డీ వ్యర్థాల శుద్ధి ప్లాంట్‌ను పరిశీలించారు. ప్లాంట్ ప్రస్తుతం వినియోగంలో లేకపోవడానికి గల కారణాలను ప్రిన్సిపల్ సెక్రటరీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర్ రావును అడిగి తెలుసుకున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ ప్లాంట్‌ను నిర్వహించలేని పక్షంలో నిబంధనల మేరకు చర్యలు చేపట్టి, జీవీఎంసీ ఆధీనంలోకి తీసుకొని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీ) రూపొందించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.సీ అండ్ డీ వ్యర్థాల ద్వారా తయారైన పేవర్ బ్లాకులు, బిల్డింగ్ బ్లాకులు, ఇటుకలు తదితర ఉత్పత్తులను జీవీఎంసీ చేపట్టే ఇంజనీరింగ్, అభివృద్ధి పనుల్లో వినియోగించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ చీఫ్ ఇంజనీర్ పి.వి.వి. సత్యనారాయణ రాజును ఆదేశించారు. తద్వారా నిర్మాణ వ్యర్థాల పునర్వినియోగంతో పాటు సహజ వనరుల వినియోగాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య, మధురవాడ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర్ రావు, చీఫ్ ఇంజనీర్ పి.వి.వి. సత్యనారాయణ రాజు, డీసీపీ రామ్మోహన్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు ,అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ ఎల్. రాజా రవికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

బుచ్చిరెడ్డిపాలెం ( సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; బుచ్చిరెడ్డిపాలెం జొన్నవాడ క్షేత్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నందు ఆంధ్రప్రదేశ్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు జిల్లా జనసేన పార్టీ పర్యవేక్షకులు వేములపాటి అజయ్ కుమార్ శనివారం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దేవస్థాన పాలకమండలి సభ్యులు నక్కల శివ కృష్ణ అతిథులకు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అతిథిలు గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి సహస్రనామార్చన పూజ, శ్రీకామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాలపూజ శ్రీలక్ష్మీ గణపతిస్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తరశతనామార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అతిథులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదములు అందచేశారు.ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళి రెడ్డి పాల్గొన్నారు.



# స్వచ్ఛతతోనే స్వర్ణాంధ్ర సాధ్యం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

## తిరుపతిని పరిశుభ్ర, సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలి: కమిషనర్ జయకృష్ణ




తిరుపతి (సింధూరదర్శిని) 19 సెప్టెంబర్ తిరుపతి జిల్లా; స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. పరిశుభ్రత అనేది కేవలం పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం తిరుపతి ఎన్జీవో కాలనీలోని మాల్వాడిగుండం కాలువ వద్ద నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి కాలువను శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, స్వచ్ఛత ఉన్న చోటే ఆరోగ్యం, ఆరోగ్యం ఉన్న చోటే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి, నగర అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, అదే విధంగా మన వీధి, కాలనీ, నగరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని, పారిశుద్ధ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. పచ్చదనం పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ, పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచి, సుందర నగరంగా నిలిపేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత సమష్టిగా కృషి చేయాలని కోరారు. నగర పరిశుభ్రత విషయంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి చెత్త, పొడి చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన నగరంగా తిరుపతిని నిలపడంలో యువత కీలక పాత్ర పోషించాలని, యువత ముందుకు వచ్చి స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత కమిషనర్ జయకృష్ణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, ఇంచార్జి జె.బి. శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, మాజీ కార్పొరేటర్ అన్నా అనిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతా హి సేవా -2026 కార్యక్రమంపై సమీక్ష

### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి (సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ తిరుపతి జిల్లా ; జిల్లాలో స్వచ్ఛతా హి సేవా – 2026 కార్యక్రమం అమలుపై జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు మరియు మున్సిపల్ సిబ్బందితో శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లు మరియు కార్యాచరణ ప్రణాళికపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని శాఖలు, స్థానిక సంస్థలు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో స్పష్టమైన, శాశ్వతమైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజల్లో అవగాహన మరియు ప్రజల భాగస్వామ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, ప్రభుత్వ శాఖలు, క్షేత్రస్థాయి సిబ్బంది మరియు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల నిర్వహణకే పరిమితం కాకుండా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత మరియు పారిశుధ్య నిర్వహణలో శాశ్వతమైన మెరుగుదలలు సాధించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల అమలును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్వహించిన కార్యక్రమాలను సమగ్రంగా డాక్యుమెంట్ చేసి, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన తిరుపతి జిల్లా సాధన దిశగా స్వచ్ఛతా హి సేవా- 2026ను ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# కుప్పం పర్యటనకు విచ్చేయుచున్న సిఎం : జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు (సింధూరదర్శిని)19 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా ; రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. సెప్టెంబరు 21, 22 తేదీల్లో కుప్పం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొని, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన నిమిషానిమిషం కార్యక్రమ వివరాలను జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

**సెప్టెంబరు 21న ముఖ్యమంత్రి కార్యక్రమాలు**

10:30 గంటలకు చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం తుమ్మిసి గ్రామంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

10:30నుంచి 10:45 గంటల వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతారు.

10:45 గంటలకు తుమ్మిసి హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి

10:55గంటలకు శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి గ్రామంలోని హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ వద్దకు చేరుకుంటారు.

10:55 నుంచి 11:15 గంటల వరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ వద్ద నిర్వహించే జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు.

11:15 గంటలకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి

11:30 గంటలకు కుప్పం మున్సిపాలిటీ తంబిగానిపల్లెలో ఇండియన్ గ్యాస్ గోడౌన్ సమీపంలోని బి సి ఎన్ గ్రాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యక్రమ వేదికకు చేరుకుంటారు.

11:30 నుంచి 11:45 గంటల వరకు రైతు బజార్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 11:45 గంటలకు కార్యక్రమ వేదిక నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి



11:50 గంటలకు కుప్పం మున్సిపాలిటీ కొత్తపేటకు చేరుకుంటారు

0.11:50 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రజా బహిరంగ సమావేశంలో పాల్గొని, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం 1:30 నుంచి 2:30 గంటల వరకు కార్యక్రమాలు రిజర్వ్‌డ్‌గా ఉంటాయి.

2:30 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాల గ్యాలరీని సందర్శిస్తారు.

4:00 గంటలకు కొత్తపేట నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి

4:15 గంటలకు శాంతిపురం మండలం కడపల్లె గ్రామంలోని నివాసానికి చేరుకుంటారు.

5.30 పి యర్ శీ పి యం ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆదిత్య బిర్లా అధికారులతో, నేషనల్ నేషనల్ హైవే అధికారులతో, జిల్లా ఫారెస్ట్ అధికారులతో సమావేశం

రాత్రి 9:30 గంటలకు: కడపల్లె నివాసం నుంచి రోడ్డు మార్గంలో కుప్పం రైల్వే స్టేషన్‌కు బయలుదేరి

9:45 గంటలకు కుప్పం రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు.

రాత్రి 9:45 నుంచి 11:00 గంటల వరకు: 11005 నంబర్ దాదర్--పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ రైలు ఫ్లాగ్‌ఆఫ్ కార్యక్రమంలో పాల్గొంటారు.

రాత్రి 11:00 గంటలకు: కుప్పం రైల్వే స్టేషన్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి

11:15 గంటలకు సంతిపురం మండలం కడపల్లె గ్రామంలోని నివాసానికి చేరుకుంటారు.

సెప్టెంబరు 22న ముఖ్యమంత్రి కార్యక్రమాలు

ఉదయం 10:55 గంటలకు: కడపల్లె గ్రామంలోని నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి

11:00 గంటలకు నివాసానికి ఎదురుగా శాంతిపురం మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమ వేదికకు చేరుకుంటారు.

11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ హెచ్ ఏ ఎం ప్రాజెక్టులు, ఈ సి పౌల్ట్రీ షెడ్లను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 12 గంటల నుండి 1 పి యం వరకు సోషల్ మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి నివాసం వద్ద సమీక్ష

మధ్యాహ్నం 1:00 గంటలకు కార్యక్రమ వేదిక నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి

1:05 గంటలకు కడపల్లె గ్రామంలోని నివాసానికి చేరుకుంటారు.

మధ్యాహ్నం 1.30 గంటలకు నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరుతారు.

మధ్యాహ్నం1:35 గంటలకు తుమ్మిసి గ్రామంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

1.40గంటలకు తుమ్మిసి హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ లో తిరుగు పయనం కానున్నారు.

# వృషభ వాహనం పై ఊరేగిన గణపయ్య

### ఆలయ ఈవో పెంచల కిషోర్



కాణిపాకం ( సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా శనివారం రాత్రి సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారు వృషభ వాహన పై కాణిపాకం పురవీధుల్లో విహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు , గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్యాంబ్లింగ్ స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి

### ఐదుగురు అరెస్ట్



నెల్లూరు (సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; కలిగిరి / జిల్లాలో పేకాట, గ్యాంబ్లింగ్ తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా ఎస్పీ డా. అజితా వెజెండ్ల ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం కలిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాతపట్నం గ్రామంలో గ్యాంబ్లింగ్ స్థావరంపై పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతున్న 5 గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.10,190/- నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు. జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా పేకాట, మట్కా, గ్యాంబ్లింగ్, కోడిపందేలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసులు మాట్లాడుతూ, జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే డయల్-112 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 93929 03413కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడిలో కలిగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు హయాంలోనే అభివృద్ధి సంక్షేమం

### ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

### ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

గూడూరు(సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; కోట/చంద్రబాబు హయాంలోనే ప్రజలకు అభివృద్ధి సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట మండలం ప్రజా దర్బార్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో కార్యాలయం నందు పలు సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వారి సమస్యల అర్జీలను తీసుకుని సంబంధిత అధికారులకు తెలిపి వారి సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




# మోహినీ అవతార వాహనసేవలో వేమిరెడ్డి దంపతులు



తిరుమల (సింధూరదర్శిని) 19 సెప్టెంబర్ తిరుపతిజిల్లా; తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు శనివారం ఉదయం మలయప్ప స్వామి వారు జగన్మోహనాకారంలో మోహినీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సర్వాలంకార భూషితుడై, తిరుచ్చిపై శ్రీకృష్ణుడి అలంకారంలో తిరుమాడ వీధుల్లో విహరించారు. శ్రీవారిమోహినీ అవతార వాహనసేవ



లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసన సభ్యురాలు, టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరు మాడ వీధుల్లో గజరాజులు ముందుగా నడుస్తుండగా, భక్తబృందాల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా సాగిన స్వామి వారి పల్లకీసేవను, అలాగే ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను వేమిరెడ్డి దంపతులు వీక్షించారు.

# స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి



గూడూరు (సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా; కోట/కోట మండలంలోని కార్యకర్తలతో సమావేశంలో భాగంగా క్లస్టర్ ఇంచార్జ్ సర్వోత్తమ రెడ్డి నివాసం నందు మండలం నాయకులు కార్యకర్తలతో సమావేశంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయిందని మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం ను డోర్ టూ డోర్ ప్రచారంలో పాల్గొని ప్రజలకు తెలిపే కార్యక్రమం ను చేపడితే కొంత మేర వరకే ప్రజలకు తెలిపారాని పూర్తిస్థాయిలో ఇంటింటికి తెలపలేకపోయమని అన్నారు. గత ప్రభుత్వ 5 ఏళ్లలో మీ గ్రామాలలో ఏమైనా అభివృద్ధి చేసిందా మనమొచ్చిన ఈ రెండేళ్లలో గ్రామాలలో ఎంతో అభివృద్ధి చేసాం. కనీసం మనం చేసిన అభివృదిని కూడా ప్రజలకు తెలపక పోతే ఎలా?

రాబోయే స్థానిక ఎలెక్షన్ లలో మనం అన్ని పంచాయతీ లలో గెలుపొందాలని అన్నారు. మనం చేసిన అభివృద్ధి ప్రజలకు తెలపాలని, ప్రజలు కూడా ఏ ప్రభుత్వం పనిచేస్తుంది, ఏ ప్రభుత్వంలో మన గ్రామాలు అభివృద్ధి చెందాయో వారికి బాగా తెలుసు అని అన్నారు.

కావున రాబోయే స్థానిక ఎన్నికలకు మనం అందరం సిద్ధంగా ఉండాలని అన్ని పంచాయతీలు గెలుపొందేలా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి , దశరధరామిరెడ్డి , తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై భక్తులకు షాపుల యజమానులకు అవగాహన




కాణిపాకం (సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినా

## ఆలయ ఈవో పెంచల కిషోర్

యక స్వామివారి దేవస్థానం నందు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనల మేరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది, దేవస్థానం అతిథి గృహం నందు దేవస్థానం దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , మరియు ఛైర్మన్ మణి నాయుడు , దేవస్థానం సిబ్బందితో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీగా బయలుదేరి ఆలయ మాడా వీధులు, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో తిరిగి ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ పై మరియు పారిశుధ్యం పై భక్తులకు మరియు షాపుల వారికి తోపుడు బండ్లు వారికి, అవగాహన తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శివ ప్రసాద్, అనసూయ, ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, ధనంజయ, సూపర్డెంట్ కోదండపాణి, దివాకర్ రెడ్డి, ఇంజనీరింగ్ ఏ.ఈలు, శానిటారీ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ రహీం జన్మదిన వేడుకలు



గూడూరు( సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ; పట్టణంలోని ఎన్ ఆర్ పేట నందు జరుగుతున్న పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి ఎండి అబ్దుల్ రహీమ్ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే పాశం సునీల్

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

కుమార్ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనారిటీ నాయకుడు అబ్దుల్ రహీమ్ పట్టణంలోని మైనారిటీ లను అందరిని ఒక తాటి పైకి తెచ్చి మొన్న ఎలెక్షన్ లలో మైనారిటీ లు అందరూ దాదాపుగా 99 % మంది కూటమి ప్రభుత్వానికే ఓటు వేశారు.వారు ఆ రోజు టౌన్‌లో గెలుపుకు కృషి చేసారు. కాబట్టే అధికారం లోకి రాగానే వారు నమాజ్ చేసుకోడానికి స్థలం లేదని కోరగా కృతజ్ఞతగా గాంధీనగర్ నందు వారికి స్థలం కేటాయించామని అన్నారు. కూటమి ప్రభుత్వం గెలుపులో అందరి కృషి ఉందని గత ప్రభుత్వం చేసిన అన్యాయాలను మరల తట్టుకోలేకే అందరూ కూటమి ని గెలిపించారు.రాబోయే స్థానిక ఎలెక్షన్ లలో కూడా కూటమి అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, ఇశ్రాయేల్ కుమార్ పాల్గొన్నారు.

# భక్తులకు కల్పించే సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ పరిశీలన





కాణిపాకం( సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయంమైనా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి ఆలయం నందు మొదటి శనివారం మరియు తిరుమల గరుడసేవ కావడంతో కాణిపాకం చెందిన యాదవ వంశస్థులచే స్వామి వారికి ప్రత్యేక 108

## ఆలయ ఈవో పెంచల కిషోర్

కళాశాభిషేకం మరియు రాత్రికి గరుడ సేవ నిర్వహించడం జరుగుతుంది.

శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , భక్తులకు కల్పించు సౌకర్యాలపై దేవాలయం పరిసర ప్రాంతాల నందు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ తో కలిసి పరిశీలించడం జరిగింది. శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నమయ్య జిల్లా చిన్నమండెం విచ్చేసిన యువకులు గణేష్ దీక్ష ఇరుములను సమర్పించడానికి కాణిపాకం స్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన గణేష్ దీక్ష మాలాధారణ భక్తులు వేశారు.




# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు( సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ నెల్లూరు జిల్లా ;/ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సొసైటీ సెంటర్ రైల్వే పై ఓవర్ బ్రిడ్జ్ నందు మునిసిపల్ కార్మికులతో కలసి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశుభ్రత, పారిశుధ్యం,వ్యర్థల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమంను 3వ శనివారం రాష్ట్రమంతా కార్యక్రమంను చేపట్టారు. ప్రజలందరూ ఇలా చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఇళ్లలో ఉన్న చెత్తను రోడ్‌పై వేయకుండా మునిసిపల్ కార్యాలయం నుండి చెత్త సేకరణ బండి వచ్చినపుడు చెత్తను అందులో మాత్రమే వేసేలా చూడాలని, అలా కాకుండా బయట ప్రాంతాలలో వేస్తే చుట్టుప్రకల వాళ్లకి రోడ్ పై వెళ్లే వారికి ఇబ్బందిగా ఉంటుందని అన్నారు.కావున ప్రజలు అందరు చుట్టూ ప్రక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున రావు, శీలం కిరణ్ కుమార్ , బిల్లు చెంచురామయ్య, ప్రణీత్ యాదవ్, వేముల సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# యాగశాలలో ప్రత్యేక పూజలు

## ఆలయ ఈవో పెంచల కిషోర్







కాణిపాకం (సింధూర దర్శిని) 19 సెప్టెంబర్ చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 21 తేదీన నిర్వహించు రథోత్సవం భాగంగా శనివారం ఉదయం రథం మునకు రథసారథి, కలశము, మరియు రథం గొడుగులకు యాగశాల నందు ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపు నిర్వహించి రథం పై నందు ప్రతిష్టించడం జరిగింది, ముందుగా రథంమును ట్రైల్ రన్ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఓ పెంచల కిషోర్ , ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నాగరాజు నాయుడు, చంద్రకళ, ఆలయ అధికారులు, అర్చకులు వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారనే విషప్రచారాన్ని ఆపండి: రోజా

## వైసీపీ హయాంలో లడ్డూ కల్తీ వార్తలను ఖండించిన రోజా

## భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని వ్యాఖ్య

## జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శ

విజయవాడ సింధూరదర్శిని: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీపై సాగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. స్వామివారి ప్రసాదాలు అత్యంత పవిత్రమైనవని... కేవలం రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతో కోట్లమంది భక్తుల నమ్మకాలతో, భావోద్వేగాలతో ఆడుకోవడాన్ని కూటమి నేతలు తక్షణమే కట్టిపెట్టాలని డిమాండ్ చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ నిజమేంటో స్పష్టంగా బయటపడిందని పేర్కొన్న రోజా... జగన్ హయాంలో కల్తీ జరిగిందంటూ వైసీపీపై చేస్తున్న విషప్రచారానికి స్వస్తి పలకాలన్నారు. జగన్ పాలన పచ్చిపాలు లాంటిదని, అక్కడ కల్తీకి ఎంతమాత్రం ఆస్కారం లేదని అన్నారు. నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్న నెయ్యి ట్యాంకర్లను టీటీడీ బోర్డు తనిఖీల్లోనే తిరస్కరించి వెనక్కి పంపినప్పుడు, ఆ నెయ్యి ప్రసాదాల్లో కలవలేదని స్పష్టమవుతున్నా, జంతువుల కొవ్వు కలిసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్య ప్రచారం చేయడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరచడమేనని రోజా తన పోస్ట్‌లో నిలదీశారు.

# మేఘాల కొండ...అదో అందమైన గమ్మత్తు !



మనకూ ఒక ఊటీ ఉంది. ఊటీ అంటే తమిళనాడుకే పరుగులు తీయాల్సిన అవసరం లేదు. ఎంచక్కా ఆంధ్రా ఊటికి వెళ్ళొచ్చు. అక్కడికి వెళ్తే చాలు పర్యాటకులు ప్రకృతితో మమేకం అవుతారు. మేఘాల కొండలను చూడొచ్చు. పాల సముద్రాన్ని తలపించే అందాలను తనివి తీరా ఆస్వాదించవచ్చు. ఇంతకీ అంత అందమైన ఆంధ్రా ఊటీ ఎక్కడ ఉంది అన్నదే కదా డౌట్. అది అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉంది. ఈ జిల్లాలో పాడేరు మండలంలోని వంజంగి గ్రామం ఇపుడు టూరిస్టులను విశేషంగా అలరిస్తోంది. ఒకపుడు అరకుని ఆంధ్రా ఊటీ అనేవారు. ఇపుడు వంజంగి దానిని తన సొంతం చేసుకుంది. ఎక్కడి నుంచో వస్తున్న వారు అంతా వంజంగికే దారి తీస్తున్నారు. అక్కడ ప్రకృతి సోయగాలను చూస్తూ తరిస్తున్నారు.

**బెస్ట్ టూరిస్ట్ స్పాట్ :**

ఆంధ్రాలో వంజంగి ఇపుడు బెస్ట్ టూరిస్ట్ స్పాట్ గా మారిపోయింది. ప్రతీ రోజూ వేలాదిగా పర్యాటకులు అక్కడికి వస్తున్నారు. దాంతో ఈ ప్రాంతం అంతా కిటకిటలాడుతోంది. సముద్రమట్టానికి మూడు వేల 400 అడుగుల ఎత్తులో ఉన్న మేఘాల కొండలని వీక్షించేందుకు పర్యాటకులు పెద్ద ఎత్తున వస్తున్నారు. ఇదంతా చూసే వారికి పాల సముద్రంగా కనిపించి కను విందు చేస్తుంది. వంజంగి మేఘాల కొండ ఇపుడు అతి పెద్ద ప్రకృతి అందంగా మారిపోయింది.

**పొరుగు రాష్ట్రాల నుంచి :**

వంజంగి ప్రకృతి అందాలను చూసేందుకు ఉత్తరాంధ్రా జిల్లాలు అయిన విశాఖ విజయనగరం శ్రీకాకుళం నుంచే కాదు ఒడిశా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి కూడా పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వస్తున్నారు. అలాగే తెలంగాణా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి కూడా టూరిస్టులు అధికంగా రావడం జరుగుతోంది. అందరిదీ ఒక్కటే మాట, ఒక్కటే గమ్య స్థానంగా ఉంది. అది వంజంగి గ్రామం. అక్కడ మేఘాల కొండను చూడాలన్నదే ప్రతీ ఒక్కరి ఆరాటంగా ఉంది. ఇటీవల కాలంలోనే వంగంగి కొండల గురించి అందరికీ తెలిసింది. అంతే విశేషంగా ప్రాచుర్యంలోకి కూడా వచ్చేసింది. ఆ నోటా ఈ నోటా విని తెలుసుకున్న వారంతా అక్కడికి వచ్చేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు.

**వేకువ జామున అందం :**

ఈ వంజంగి వద్ద ఉన్న మేఘాల కొండలను చూడాలీ అంటే తెల్లవారుజామున అయిదు గంటలకే కొండపైకి చేరుకోవాల్సి ఉంటుంది. అపుడే కంటికి ఎంతో కనువిందు చేసే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. కళ్ల ముందే మేఘాలన్నీ పాలసముద్రంలా ఒక్కసారిగా పరుచుకుంటాయి. ఈ తెల్లని కొండలన్నీ పాలసముద్రంలో ద్వీపాల్లా మెరుస్తాయి. ఆ అద్భుత దృశ్యాలను తమ కెమెరాలో బంధించేందుకు పర్యాటకులు ఉదయం మూడు గంటల నుండే కొండ ఎక్కడం ప్రారంభిస్తున్నారు అంటే ప్రకృతి ఎంతలా వారిని కట్టి పడేస్తుందో అర్థం చేసుకోవాల్సిందే మరి. కొండలను చేరుకుంటే అక్కడ నిజంగా స్వర్గమే దిగివచ్చినట్లుగా భావన కలుగుతుంది. అంతే కాదు తాము మేఘాల పైన నిలబడినట్లుగా గొప్ప అనుభూతి కూడా కలుగుతుంది.

**అలసట మరచిపోయి :**

కొండలను ఎక్కాలంటే కష్టపడాల్సిందే. అది కూడా వేకువ జామున అంటే ఇంకా కష్టమే. అయితే ప్రకృతి ఒడిలోకి వెళున్నామన్న తీయని భావన ఎవరికీ ఈ కష్టాన్ని తెలియనీయదు. దాంతో తెల్లవారుజామున చలిలో కొండ ఎక్కడం ఎంతటి కష్టమైనా సరే ఒక్కసారి ఆ కొండ అంచులకు చేరాక అలసట అంతా మర్చిపోతారు. అదే అందమైన గమ్మత్తుగా పర్యాటకులు చెబుతారు. ఇక ఇక్కడికి వచ్చిన వారు అనే ఒకే ఒక మాట ఏంటి అంటే జీవితంలో ఒక్కసారైనా చూడాల్సిన ప్రదేశం ఇదే అని. ప్రతీ రోజూ వేలాదిగా వచ్చే జనంతో వంజంగి కొండలు కళకళలాడుతుంటే ఇక వారాంతంలో అయితే ఈ తాకిడి మరింత ఎక్కువగా ఉంటుంది. వీకెండ్స్ లో ఏకంగా మూడు వేల మంది దాకా పర్యాటకులు ఇక్కడికి వస్తున్నటుగా అంచనా ఉంది.

**టూరిజం పరంగా చూస్తే :**

అయితే ఇటీవల కాలంలో అందరినీ ఆకట్టుకుంటున్న వంజంగి కొండల విషయంలో పర్యాటక శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. పార్కింగ్ తో పాటు టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడంతో పర్యాటకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అటవీ శాఖ పర్యాటక శాఖ సంయుక్తంగా మౌలిక వసతులు కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు. ఇక పర్యాటకుల రాక పెరగడంతో పాడేరు ప్రాంతంలోని స్థానిక గిరిజన యువతకు ఉపాధి బాగా లభిస్తోంది. వారంతా జీపు డ్రైవర్లుగా గైడ్లుగా మారి ఉపాధి పొందుతున్నారు. మొత్తం మీద చూస్తే ఏపీ టూరిజం మ్యాప్ లో ఇప్పుడు వంజంగి మేఘాల కొండా హాట్ ఫేవరేట్ స్పాట్ గా నిలుస్తోంది అంటే అతిశయోక్తి లేదు.

# అట్టహాసంగా ఆసియా క్రీడలు ప్రారంభం..

భారత పతాకధారులుగా పవన్ సెహ్రావత్, మను భాకర్

జపాన్‌లో నేటి నుంచి 2026 ఆసియా క్రీడలు

భారత పతాకధారులుగా కబడ్డీ ప్లేయర్ పవన్, షూటర్ మను భాకర్

తాజిందర్‌పాల్ స్థానంలో అనూహ్యంగా పవన్‌కు దక్కిన అవకాశం

ఈ క్రీడల్లో 36 క్రీడాంశాల్లో 503 మంది భారత అథ్లెట్ల పోటీ

గత రికార్డును అధిగమించడమే లక్ష్యంగా బరిలోకి భారత్




జపాన్‌లోని ఐచి-నగోయాలో 20వ ఆసియా క్రీడలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పాలోమా మిజుహో స్టేడియంలో జరిగిన ఆరంభ వేడుకల్లో భారత బృందానికి పతాకధారులుగా కబడ్డీ ప్లేయర్ పవన్ సెహ్రావత్, ఒలింపిక్ పతక విజేత మను భాకర్ వ్యవహరించారు. వీరిద్దరూ త్రివర్ణ పతాకాన్ని చేతబూని భారత బృందాన్ని ముందుండి నడిపించారు.

ఈ మెగా ఈవెంట్‌లో భారత్ తరఫున 36 క్రీడల్లో 503 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. వాస్తవానికి పురుషుల విభాగంలో ఫ్లాగ్ బేరర్‌గా షాట్‌పుటర్ తాజిందర్‌పాల్ సింగ్ తూర్‌ను ఎంపిక చేశారు. అయితే, అతడికి సంబంధించిన సెరిమోనియల్ కిట్ సకాలంలో అందకపోవడంతో వేడుకకు హాజరు కాలేకపోయాడు. దీంతో అతడి స్థానంలో పవన్ సెహ్రావత్‌కు ఈ గౌరవం దక్కింది. గత ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత కబడ్డీ జట్టులో పవన్ సభ్యుడిగా ఉన్నాడు. మహిళల విభాగంలో పతాకధారిగా వ్యవహరించిన మను భాకర్, పారిస్ 2024 ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు సాధించింది. స్వతంత్ర భారత చరిత్రలో ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన తొలి అథ్లెట్‌గా ఆమె రికార్డు సృష్టించింది. ఈ క్రీడల్లో ఆమె 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, 25 మీటర్ల పిస్టల్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లలో పోటీపడనుంది. గతంలో హాంగ్‌జౌ 2022 ఆసియా క్రీడల్లో 107 పతకాలతో రికార్డు సృష్టించిన భారత్, ఈసారి ఆ ప్రదర్శనను అధిగమించి మరిన్ని పతకాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# వొకేషనల్ విద్యతో భవిష్యత్‌కు బాట

దర్శి, సింధూరదర్శిని: మండలంలోని పొతకమూరు జడ్పీ హైస్కూల్ లో తొమ్మిది, పదవతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు హెచ్.ఎమ్ జి.చంద్రమోహన్ సారథ్యంలో ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. అందులో భాగంగా ఎలక్ట్రానిక్స్ ట్రేడ్‌కి సంబందించిన పిల్లలు దర్శిలోని పొదిలి రోడ్డు లో ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సందర్శించి, కరెంట్ ఉత్పత్తి, స్టోరేషన్, ప్రవాహం గూర్చి సమాచారం తెలుసుకున్నారు.

రిటైల్ ట్రేడ్‌కి సంబందించిన పిల్లలు 'మోర్ సూపర్ మార్కెట్'ను సందర్శించి స్టాల్స్‌లోని ప్రొడక్ట్స్, వాటి వెల, డిస్కౌంట్స్, విక్రయించే విధానం, బిల్లింగ్ ప్రాసెస్, కస్టమర్ ను రిసీవ్ చేసుకునే విధానం, ఇస్తున్న వివిధ ఆఫర్ల గూర్చి తెలుసుకోవడం జరిగింది. ఈకార్యక్రమాల్లో వొకేషనల్ ట్రైనర్స్ ఎమ్.గోవర్ధన్, ఖాదర్ బాషా, బి.కాశయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించారు.

# కాకినాడ జీజీహెచ్‌లో మెరుగుపడనున్న క్యాన్సర్ వైద్య సేవలు

ఓయన్‌జీసీ సహాయంతో రూ.36.65కోట్లతో ఆధునిక చికిత్సా పరికరాల ఏర్పాటు

అందుబాటులోకి రానున్న అత్యాధునిక లీనియర్ యాక్సిలరేటర్ 'హేలా' - త్వరలో సేవల్ని ప్రారంభించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం

అమరావతి సింధూరదర్శిని: రాష్ట్రంలో ప్రధాన ప్రభుత్వ సర్వజనాసుపత్రుల్లో ఒకటైన కాకినాడ జీజీహెచ్‌లో త్వరలో క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఈదిశగా రూ. 36.65 కోట్ల వ్యయంతో హై ఎనర్జీ లీనియర్ యాక్సిలరేటర్ ( హెచ్ఇఎల్ఎ-హేలా)తో పాటు సీటీ స్కాన్ మెషీన్ ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఓయన్‌జీసీ అంగీకరించింది. ఈ ఆధునిక పరికరాల ఏర్పాటుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సియస్ఆర్) కింద వ్యయాన్ని భరించేందుకు ఓయన్‌జీసీ ముందుకొచ్చింది. భారీ వ్యయంతో కూడిన ఈ పరికరాలు ఏర్పాటుకు సంబంధించి ఓయన్‌జీసీ మరియు కాకినాడ జీజీహెచ్ ల మధ్య ఒప్పందం చేసుకునేందుకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. కాకినాడ ప్రాంత ప్రజల ప్రయోజనం కోసం సాయమందించేందుకు ముందు కొచ్చిన ఓయన్‌జీసీ యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. పరికరాల కొనుగోలు, ఏర్పాటును వీలైనంత త్వరలో పూర్తి చేసి క్యాన్సర్ రోగులకు ఆధునిక చికిత్సలను ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.




**"హేలా' తో ప్రయోజనాలు**

కాకినాడ జీజీహెచ్‌లో ప్రస్తుతం క్యాన్సర్ రోగులకు టెలికోబాల్ట్ మెషీన్ ద్వారా రేడియేషన్ చికిత్సను అందిస్తున్నారు. కోబాల్ట్ రేడియో న్యూక్లైడ్ ఆధారంగా పనిచేసే ఈ మెషీన్ ద్వారా అందించే రేడియేషన్ రోగి క్యాన్సర్ కణాలతో పాటు సాధారణ కణజాలాన్ని కూడా ప్రభావితం చేస్తుందని, దీనివల్ల రోగులకు కొంత ఇబ్బంది ఎదురవుతుందని కాకినాడ జీజీహెచ్ రేడియే షన్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసన్ తెలిపారు. లీనియర్ యాక్సిలరేటర్ ద్వారా అందించే చికిత్సలో ఈ దుష్పరిణామాలు ఉండవని ఆయన అన్నారు. కాకినాడ నగరంలో ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో 3 లీనియర్ యాక్సిలరేటర్లు అందుబాటులో ఉన్నాయని, కాకినాడ జీజీహెచ్‌లో సాధారణ లీనియర్ యాక్సిలరేటర్ కంటే మెరుగైన రూ.30 కోట్ల వ్యయంతో కూడిన హై ఎనర్జీ లీనియర్ యాక్సిలరేటర్ (హేలా)ను ఏర్పాటు చేయనున్నామని, దీనివల్ల మరింత మెరుగైన సేవలు లభిస్తాయని తెలిపారు.

సాధారణ లీనియర్ యాక్సిలరేటర్ కేవలం 6 ఎంవి స్థాయి రేడియేషన్‌ను మాత్రమే అందిస్తుందని, దీనికి భిన్నంగా హేలా 6 ఎంవి మరియు 15 ఎంవి శక్తితో కూడిన రేడియేషన్‌ను అందిస్తుందని డాక్టర్ శ్రీనివాసన్ వివరించారు. రోగి బరువు, ఊబకాయం స్థితిని బట్టి క్యాన్సర్ కణితి లోతు ఆధారంగా నిర్దిష్ట రీతిలో రేడియేషన్ చికిత్సను అందించడానికి ఆధునిక హేలా మెషీన్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో క్యాన్సర్ స్థితిని బట్టి రేడియేషన్ చికిత్సకు కనీసంగా రూ. 2 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు ఖర్చువుతుందని, కాకినాడ జీజీహెచ్‌లో హేలా ఏర్పాటుతో రోగులకు ఈ మేరకు ఉచితంగా క్యాన్సర్ చికిత్స అభిస్తుందని డాక్టర్ శ్రీనివాసన్ వివరించారు. ప్రస్తుతం కోబాల్ట్ మెషీన్‌తో రోజుకు సగటున 25 మంది రోగులకు చికిత్సను అందిస్తున్నామని, హేలా ఏర్పాటుతో రోజుకు 60 నుంచి 70 మంది ప్రయోజనం పొందనున్నారని ఆయన తెలిపారు. ఈ ఆధునిక యంత్రాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతో ఇప్పటికే రూ. 7 కోట్ల ఖర్చుతో బంకర్‌ను ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు. హేలా యంత్రం ద్వారా రేడియేషన్ చికిత్స ప్రారంభించే ముందు సీటీ స్కాన్ యంత్రంతో రోగికి పరీక్షలు చేసి మూడు కోణాలనుంచి క్యాన్సర్ కణితి ఉన్న ప్రదేశాన్ని నిర్ధిష్టంగా గుర్తిస్తారు.

# ఫోర్డ్‌లాండియా: అమెజాన్ అడవిలో హెన్రీ ఫోర్డ్ కట్టిన పట్టణం ఎందుకు కనుమరుగైంది?

కార్ల టైర్ల కోసం అమెజాన్‌లో హెన్రీ ఫోర్డ్ రబ్బరు ప్రాజెక్ట్

స్థానిక సంస్కృతిని కాదని అమెరికన్ పద్ధతులు..

పెల్లుబికిన తిరుగుబాటు

రబ్బరు చెట్లను ఒకేచోట నాటడం..

తెగుళ్లతో నాశనమైన తోటలు

భారీ నష్టాలతో బ్రెజిల్ ప్రభుత్వానికి ప్రాజెక్టు విక్రయం

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఫోర్డ్ మోటార్స్ వ్యవస్థాపకుడు హెన్రీ ఫోర్డ్, ఒకప్పుడు అమెజాన్ అడవుల నడిబొడ్డున అమెరికన్ జీవనశైలి ప్రతిబింబించేలా ఒక పట్టణాన్నే నిర్మించారు. తన కార్ల కర్మాగారాలకు అవసరమైన రబ్బరును నిరంతరాయంగా సరఫరా చేయాలనే లక్ష్యంతో 'ఫోర్డ్‌లాండియా' పేరుతో ఆయన ఒక భారీ ప్రాజెక్టును చేపట్టారు. అయితే, ఆ ప్రణాళికలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడంతో, చివరికి భారీ నష్టాలతో ఆ ప్రాజెక్టును విక్రయించాల్సి వచ్చింది. 1927-28 కాలంలో బ్రెజిల్‌లోని అమెజాన్ అడవుల్లో, టపాజోస్ నదీ



తీరంలో హెన్రీ ఫోర్డ్ సుమారు 10లక్షల హెక్టార్ల భూమిని లీజుకు తీసుకున్నారు. కార్ల తయారీలో కీలకమైన టైర్లు, బెల్టులు వంటి విడిభాగాలకు కావాల్సిన రబ్బరును సొంతంగానే పండించాలన్నది ఆయన వ్యూహం. అప్పట్లో రబ్బరు వాణిజ్యంపై బ్రిటిష్, డచ్ దేశాల ఆధిపత్యాన్ని నిరోధించాలన్న సంకల్పంతో ఆయన ఈ అడుగు వేశారు. ఈ క్రమంలోనే అక్కడ స్విమ్మింగ్ పూల్, గోల్ఫ్ కోర్స్, సినిమా థియేటర్ వంటి సకల సౌకర్యాలతో కూడిన ఒక ఆధునిక పట్టణాన్ని నిర్మించారు. అయితే, ఈ ప్రాజెక్ట్ పలు కారణాల వల్ల విఫలమైంది. వ్యవసాయ నిపుణుల మార్గదర్శకత్వానికి బదులుగా పారిశ్రామిక నిర్వాహకులతో ప్రాజెక్టును నిర్వహించడం ప్రాథమిక తప్పిదంగా మారింది. అంతేకాకుండా, మద్యపానం, పొగాకుపై నిషేధం, అమెరికన్ పనివేళలు, ఆహారపు అలవాట్లను బలవంతంగా రుద్దడం వంటి కఠిన నిబంధనలను స్థానిక కార్మికులు అంగీకరించలేకపోయారు. ఇది 1930లో పెద్ద ఎత్తున తిరుగుబాటుకు దారితీసింది. వీటన్నింటికీ మించి, రబ్బరు చెట్లను అతి దగ్గరగా నాటడం వల్ల "సౌత్ అమెరికన్ లీఫ్ బ్లైట్" అనే శిలీంధ్రం, ఇతర కీటకాలు సులభంగా వ్యాపించి పంటను పూర్తిగా నాశనం చేశాయి. అనంతరం "బెల్టెర్రా" అనే మరో ప్రాంతంలో నిపుణుల పర్యవేక్షణలో ఈ ప్రాజెక్టును కొనసాగించినప్పటికీ ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగలేదు. ఫోర్డ్ సంస్థకు ఏడాదికి 38,000 టన్నులు రబ్బరు అవసరం కాగా, అక్కడ కేవలం 750 టన్నుల మాత్రమే ఉత్పత్తి అయ్యింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత కృత్రిమ (సింథటిక్) రబ్బరు అందుబాటులోకి రావడం, ఆసియా మార్కెట్లు తిరిగి తెరుచుకోవడంతో ఫోర్డ్ ప్రాజెక్టు ప్రాధాన్యత కోల్పోయింది. ఫలితంగా, సుమారు 20 మిలియన్ డాలర్లు పెట్టుబడితో చేపట్టిన ఈ ప్రాజెక్టును 1945లో ఫోర్డ్ మోటార్ కంపెనీ కేవలం 2,50,000 డాలర్లకే బ్రెజిల్ ప్రభుత్వానికి విక్రయించింది. ఇంతటి భారీ ప్రాజెక్టును నిర్మించిన హెన్రీ ఫోర్డ్, తన జీవితంలో ఒక్కసారి కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించకపోవడం గమనార్హం.



## ఈ 8 అలవాట్లే మీ మోకాళ్లను నెమ్మదిగా దెబ్బతీస్తున్నాయి!

మోకాళ్లు మన శరీర బరువును మోస్తూ రోజంతా పనిచేస్తుంటాయి. నడవడం, మెట్లు ఎక్కడం, కూర్చోవడం, లేవడం.. ఇలా ప్రతి కదలికలోనూ వాటి పాత్ర ఉంటుంది. వయసు పెరగడం, గాయాలు మాత్రమే మోకాళ్ల సమస్యలకు కారణం కాదు. మనం రోజూ చేసే కొన్ని చిన్న అలవాట్లు కూడా మోకాళ్లపై అదనపు ఒత్తిడిని పెంచవచ్చు. ఎక్కువసేపు కదలకుండా కూర్చోవడం, వ్యాయామం విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, తప్పుగా వ్యాయామాలు చేయడం వంటివి క్రమంగా కీళ్లలో బిగుతు, కండరాల బలహీనత, అసౌకర్యానికి దారితీయవచ్చు. అయితే ఈ అలవాట్లు తప్పనిసరిగా మోకాళ్లను దెబ్బతీస్తాయని కాదు. కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగ్గా కాపాడుకోవచ్చు. ఎక్కువసేపు కూర్చోవడం: గంటల తరబడి కదలకుండా కూర్చుంటే మోకాళ్లకు అండగా ఉండే తొడ, నడుము కండరాలు బలహీనపడవచ్చు. మధ్య మధ్యలో లేచి కొద్దిసేపు నడవడం లేదా కాళ్లను కదిలించడం మంచిది. అతిగా మెట్లు ఎక్కడం: మెట్లు ఎక్కడం మంచి వ్యాయామమే. కానీ సరైన బలం లేకుండా పదేపదే ఎక్కువ మెట్లు ఎక్కడం మోకాళ్లపై ఒత్తిడిని పెంచవచ్చు. వార్మప్ లేకుండా వ్యాయామం: ఒక్కసారిగా పరుగు, జంపింగ్, స్క్వాట్స్ వంటి వ్యాయామాలు ప్రారంభించడం కండరాలు, కీళ్లపై అదనపు ఒత్తిడిని కలిగించవచ్చు. ముందుగా కొన్ని నిమిషాలు తేలికపాటి కదలికలు చేయాలి. నొప్పిని పట్టించుకోకపోవడం: వ్యాయామం సమయంలో మోకాళ్లలో నొప్పి వస్తున్నా అలాగే కొనసాగించడం సమస్యను మరింత పెంచవచ్చు. నొప్పి పదేపదే వస్తే వ్యాయామ తీవ్రత తగ్గించి వైద్య నిపుణుడిని సంప్రదించాలి. సరైన సపోర్ట్ లేని షూ: సరిగ్గా సరిపోని లేదా తగిన సపోర్ట్ ఇవ్వని చెప్పులు నడిచే విధానాన్ని ప్రభావితం చేయవచ్చు. ముఖ్యంగా ఎక్కువసేపు నడిచేటప్పుడు లేదా వ్యాయామం చేసేటప్పుడు సౌకర్యవంతమైన షూ ఎంచుకోవాలి.

వ్యాయామం పూర్తిగా మానేయడం: అతిగా వ్యాయామం చేయడం ఎంత సమస్యో, అసలు శారీరక శ్రమ లేకపోవడం కూడా అంతే మంచిది కాదు. నడక, సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి తక్కువ ప్రభావం కలిగించే వ్యాయామాలు కండరాల బలాన్ని, కదలికను కొనసాగించడంలో సహాయపడతాయి.

అధిక బరువు: శరీర బరువు పెరిగితే మోకాళ్లపై పడే భారం కూడా పెరుగుతుంది. దీర్ఘకాలంలో ఇది మోకాళ్ల నొప్పి, ఆస్టియో ఆర్థరైటిస్ వంటి సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉంది. బరువు తగ్గాలంటే సమతుల ఆహారం, క్రమమైన శారీరక శ్రమపై దృష్టిపెట్టాలి.

స్క్వాట్స్, వెయిట్ లిఫ్టింగ్‌లో తప్పు పద్ధతి: తప్పుగా స్క్వాట్స్, లంజెస్ లేదా బరువులు ఎత్తడం వల్ల మోకాళ్లపై అనవసరమైన ఒత్తిడి పడవచ్చు. బరువు పెంచే ముందు సరైన పద్ధతిని నేర్చుకోవడం ముఖ్యం.

మోకాళ్లలో నొప్పి నిరంతరం కొనసాగితే లేదా క్రమంగా పెరుగుతుంటే స్వయంగా వ్యాయామాలు కొనసాగించకుండా వైద్య నిపుణుడిని సంప్రదించడం మంచిది.

## ఆనందంగా ఉండాలనుకుంటున్నారా ?

మంచిదే ఇన్నాళ్ళకు మంచి ఆలోచన వచ్చింది.... మన ఇల్లు శుభ్రంగా, అందంగా, ప్రశాంతంగా ఉండాలను కుంటే మనం ఏమి చేయాలి. ఇంటికి పట్టిన బూజు, చెత్త, చెదారం తొలగించాలి. ఇంట్లో సామాన్లు అన్ని ఒక పద్ధతి లొ ఉంచాలి. పనికి రాని వస్తువులు, ఇంట్లో అడ్డంగా ఉపయోగం లేకుండా ఉన్న వస్తువులు బయట పడేయాలి అంతే కదా.మరి మనం ఆనందంగా ఉండాలంటే చేయవలసినది అదే. ముందు ఇప్ప టికే మన మనస్సుల్లో ఉన్న చెత్త.. మన ప్రవర్తనలో ఉన్న చెడు అలవాట్లు జాగ్రత్తగా నేర్పుగా ఓర్పుగా అవతల పారే యాలి. ఆనందంగా ఉండాలంటే మనలో తొలగించు కోవలసిన మరియు వదిలించుకో వలసిన ఈ చెత్త ఏమిటో చూద్దాం.



**1.పనికిమాలిన ఇబ్బంది పెడుతున్న బంధాలను, బంధుత్వాలను మనసులోంచి బయటపడేయండి**

అదేమిటండి? అంత మాట అనేసారని మీకు అనిపించ వచ్చు. కాని తప్పదు . మనకు చికాకులు తెప్పిస్తూ మన ఆనందాన్ని హరించి వేస్తూన బంధాలు..స్నేహాలు మనసు లోంచి బయట పడేయండి. ఎంతకు మారని వారి ని మారు తారని ప్రయత్నించడం... మనం ఎంత సర్దుకు పోతున్న మన గురించి నలుగురికి చెడు ప్రచారం చేసే వారిని పట్టుకొని వేలాడటం వలన మన ఆనందం ఆవిరై పోతుం టుంది. మన కన్నా మనకి ఎవరూ ముఖ్యం కాదు..అటువంటి వారు ఫేస్ బుక్ స్నేహితులైన, వాస్తవ ప్రపంచంలోని స్నేహితులైన, బంధువులైన, రాబందువులైన జాగ్రత్త గా పరిశీలించి ఒకటికి రెండు సార్లు ఆలోచించి సెలెక్ట్ చేసి డిలిట్ బటన్ నొక్కండి.. ఆనందాన్ని కాపాడుకోండి.

**2. ఒత్తిడికి దూరంగా ఉండండి**

జీవితం ప్రెషర్ కుకర్ కాదు. ప్రతీ చిన్న విషయానికి పెద్ద విషయానికి తీవ్ర ఒత్తిడికి లోనవడానికి.. ఒత్తిడికి లోనైతే ఆనందమే కాదు ఆరోగ్యం కూడా అటక ఎక్కు తుంది. మనం ముందు ఉంటేనే కదా... ఆయా పనులు అయ్యేవి లేనివి చూడటానికి... జరిగేవి ఎలాగు జరగక మానవు... కాబట్టి ప్రతీ విషయానికి తీవ్రంగా స్పందించి ఒత్తిడి తెచ్చుకొనే తత్వాన్ని వీలైనంత త్వరలో తుడిచి అవతల పారేయండి.

**3. ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ఇబ్బంది పెట్టె చెడు అలవాట్లకు స్వస్తి చెప్పండి:**

అతి నిద్ర కాని, బద్ధకం గాని, సోమరితనం గాని, అతి స్నేహాలు గాని, ఫేస్ బుక్ గాని, చాటింగ్ కాని, బాతా ఖానీలు గాని , విండో షాపింగ్ కాని , ఇలా ఏవైనా మీకు ఇబ్బంది పెడుతూన అలవాట్లు తాత్కాలికంగా మీకు ఆనందం కలిగిస్తున్న శాశ్వతంగా తీవ్ర ఇబంది కలిగిం చవచ్చు. కాబట్టి ఇలాంటి చెడు అలవాట్లు ఏమిటో గుర్తించి ఫినాయిల్ వేసి కడిగి అవతల పారేయండి.

**4.ప్రతి ఒక్కరినీ సంతృప్తి పరచాలని ప్రయత్నించకండి:**

భగవంతుడు ఈ జీవితాన్ని మనకి కానుకగా ఇచ్చాడు. ఆన ందంగా జీవిస్తూ నలుగురినీ ఆనందంగా ఉంచడం మంచిదే కాని అందరినీ సంతృప్తి పరచడం వలన మనం ఆనందంగా ఉంటాం అనుకోవడం కన్నా మూర్ఖ త్వం మరొ కటి ఉండదు. ఆత్మ సంతృప్తిని మించిన ఆనందం ఎక్కడా ఉండదు. కాబట్టి ప్రతిఒక్కరిని ఆఖరికి ఇంట్లో పని మనిషిని, వాచ్‌మేన్‌ని ఆఫీస్‌లో బాస్‌ని, కొలీగ్స్‌ని, బంధువుల్ని అందరినీ సంతృప్తి పరుస్తూ జీవించాలనే మీ మహాయజ్ఞం మీద చన్నీళ్ళు పోసి హాయిగా ఉండండి.

**5.ఎవరో అపార్థం చేసుకున్నారు సరిగా అర్థం చేసు కోలేదు అనే భావాన్ని విడిచి పెట్టండి:**

ఉదాహరణకి మీరు కొరియా లేదా జపాన్ సినిమా చూసారు .. మీకు ఒక్క ముక్క అర్థం కాలేదు. అది ఎవరి తప్పు ఆ సినిమా డైరెక్టర్ దా, హీరో దా, లేదా ఆ సినిమా ఆడుతున్న థియేటర్ దా? ఆభాష రాకుండా చూసిన మనదే కదా ! అంటే ఎవరో గాడిద మనల్ని సరిగా అర్థం చేసుకోలేక ఓండ్ర పెడుతుంటే ఆ తప్పు ఎవరిదీ. అదేం టండి గాడిద అనేసారు అంటారా ? సారీ గాడిదను అవ మాన పరిచినందుకు వాళ్లకు మనం అర్థం కాక పొతే మంచి డిక్షనరీ కొనుక్కొని నేర్చు కోమనండి. ఎవరో అపార్థం చేసుకున్నారని ముక్కు చీదు కొని ఏడుపు మొదలెట్టవద్దు. ముందు మొహం కడు క్కొని అద్దంలో మీ ముఖారవిందాన్ని ఆనందించండి..

**6. ఎవరిని అనవసరంగా అనుకరించవద్దు**

మీరు మీరే... ఎవరి నుండైనా ప్రేరణ పొందండి తప్పు లేదు కాని పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టు గుడ్డిగా ఎవరినీ అనుకరించడానికి ప్రయత్నించవద్దు. ఎందువలన అంటే ఒకరిని అనుసరించాలని లేదా ఒకరిలా ఉండాలని ప్రయత్నిస్తే అది లేనిపోనీ తల నొప్పులకు దారి తీస్తుంది. అనుకరణ వేరు అనుసరణ వేరు, అనుకరణ అనేది మూర్ఖ త్వం మన వ్యక్తిత్వాన్ని ,అస్తిత్వాన్ని దెబ్బతీస్తుంది. అనుసరణ మన వ్యక్తిత్వానికి కొత్త సొగసులు అద్దుతుంది. మనం మనలా ఉండటంలో ఆనందం. మనలను మనంగా స్వీకరించడంలో ఉన్న ఆత్మ సంతృప్తి దేనిలోనూ ఉండదు.

**7.ఎవరిని విపరీతంగా ద్వేషించవద్దు అలా అని ఎవరిని విపరీతంగా ప్రేమించవద్దు:**

అతి సర్వత్రా వర్జయేత్ ..ద్వేషం అనర్థదాయకం. ఎవరు పూర్తిగా మంచివారు ఉండరు అలా అని పూర్తిగా చెడ్డవారు ఉండరు. పరిస్థితులు బట్టి వారి అవసరాల బట్టి వారి హొదా బట్టి వారి పరిస్థితి బట్టి రకరకాలు గా మారుతుంటారు... శాశ్వత స్నేహితులు ఉండరు. శాశ్వత శత్రువులు ఉండరు. అతిగా ప్రేమించడం వలన దానికి మించిన శోకానికి బాధకు గురికావాలి. అతిగా ద్వేషిం చడం వలన అనారోగ్యం కోరి తెచ్చుకోవలసి వస్తుంది. ఈ మహా ప్రయాణంలో తోటి ప్రయాణికులు వస్తుం టారు.. పోతుంటారు..బంధాల బంధనాలతో స్వేచ్ఛను హరించు కోవద్దు. ఆనందాన్ని ఆవిరి చేసుకోవద్దు.

**8.జరిగిపోయిన దానికి, జరగబోయే దానికి ప్రాధాన్యత ఇవ్వవద్దు.**

మన ఆనందాన్ని హరించేవి గతం గురించి పశ్చాతాపం మరియు భవిష్యత్తు గురించి ఆందోళన. మన ఆలోచనల్లో 65 శాతం గతం గురించి 30శాతం భవిష్యత్తు గురించి ఉంటా యట. అంటే కేవలం 5శాతం వర్తమానం గురించి ఆలోచి స్తామన్నమాట. చిన్న పిల్లలు ఎప్పుడు ఆనందంగా ఉండటానికి కారణం ఏమిటంటే నూటికి నూరు పాళ్ళు వారు వర్తమానంలొ జీవిస్తారట. ది పవర్ ఆఫ్ నౌ అనే పుస్తకంలో ఎకార్ట్ టాలి వర్తమానంలో జీవించే వారికి ఆనందం వెంటే ఉంటుందని వివరిస్తాడు.

**9.ఎప్పుడు తమ గొప్పలు చెప్పుకుంటూ , మనల్ని కించ పరుస్తూ, మనల్ని తక్కువ చేసే మాటలాడే వారికి దూరంగా ఉండండి**

మన స్నేహితుల్లో గాని బంధువుల్లో గాని కొద్ది మంది తమను తాము గొప్ప వారిగా భావించుకుంటూ నిత్యం స్వోత్కర్ష లతో సోది వేయడమే కాకుండా మనల్ని బాగా తక్కువ చేసి మాట్లాడుతుంటారు....తామేదో అంతర్జా తీయ స్థాయిలో ఉన్నట్టు మనమేదో గల్లీ కి పరిమితం అయ్యే టట్టు మాట్లాడుతారు..మీరు చేయాల్సిన పని ఏమిటంటే మార్కెట్‌కి వెళ్లి ఒక మంచి అద్దం కొని వారికి బహుమతిగా ఇచ్చి ఒకసారి తమ సౌందర్యాన్ని తనివితీరా చూసుకోమని ఒక సలహా ఇచ్చి వారి స్నేహానికి శాశ్వతంగా సెలవు చెప్పండి.

**10.పెద్దపెద్దకోరికలు పెద్దపెద్ద కలలు కనడం మానకండి**

కోరిక, ఆశ అనేది మన జీవితంలో చైతన్యాన్ని తెస్తుంది. కలలు కనడం ఆ కలలను సాకారం చేసుకోవడంలో ఉన్న సంతృప్తి వేరు. పెద్ద పెద్ద కలలు మన ఆత్మా విశ్వాసానికి ఆత్మ ఔన్నత్వానికి నిదర్శనం. ఎట్టి పరిస్థితుల్లో మనం ఒకరి కన్నా తక్కువ అనే భావాన్ని మన వలన పెద్ద పెద్ద విష యాలు సాధ్యం కాదు అనే భావనలను ప్రక్కన పెట్టి నిత్యం ఆనందాన్ని వెతుక్కుంటూ మన ఆనందాన్ని దూరం చేసే వాటిని దూరంగా పెడుతూ జీవితంలో ప్రతీ క్షణాన్ని ఆనందించండి. ఆ ఆనందాన్ని నలుగురికి పంచండి.

## పాత రోజులు గుర్తొస్తున్నాయ్.. పల్లెల్లో ‘ఇరుముడి’ పండగ.. టూరింగ్ టాకీస్‌ను గుర్తుచేస్తున్న రవితేజ సినిమా!

**రవితేజ ‘ఇరుముడి’ చిత్రానికి అపూర్వ ఆదరణ – నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్నా వీధుల్లో సామూహిక వీక్షణ**

**పాతకాలపు టూరింగ్ టాకీస్ అనుభూతిని గుర్తుచేస్తున్న దృశ్యాలు – గ్రామాల్లో ప్రొజెక్టర్లు, పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేసి చూస్తున్న ప్రజలు**





మాస్ మహారాజా రవితేజ నటించిన ‘ఇరుముడి’ చిత్రం థియేటర్లలో చారిత్రక విజయం సాధించడమే కాకుండా ఇప్పుడు ఓటీటీ వేదికగా సరికొత్త సాంస్కృతిక ప్రభంజనం సృష్టిస్తోంది. నిన్నటి నుంచి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా ఓటీటీలో సినిమా వస్తే ప్రేక్షకులు తమ ఇళ్లకే పరిమితమై చూస్తుంటారు.

కానీ ‘ఇరుముడి’ విషయంలో గ్రామీణ ప్రాంతాల్లో అపూర్వ దృశ్యం ఆవిష్కృతమవుతోంది. పల్లెల్లోని ప్రజలు పాతకాలపు టూరింగ్ టాకీస్ లేదా బయోస్కోప్‌లను గుర్తుచేస్తూ, సామూహికంగా ఈ చిత్రాన్ని వీక్షిస్తూ సంబరాలు చేసుకుంటున్నారు.

గ్రామ కూడళ్లలో, గల్లీల్లోని గణేశ్ నవరాత్రి ఉత్సవాల మండపాల వద్ద స్థానికులు పెద్ద టీవీ స్క్రీన్లు, ప్రొజెక్టర్లను ఏర్పాటు చేసుకుని ఊరంతా ఒకేచోట చేరి ఈ సినిమా చూస్తున్నారు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ కలిసి నేలపై కూర్చుని సినిమాను ఆస్వాదిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ముఖ్యంగా ‘ఇరుముడి కట్టు’, ‘మల్లెపూల పల్లకి’ వంటి పాటలు వచ్చినప్పుడు ప్రేక్షకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తున్నారు. అలాగే, తండ్రీకూతుళ్ల మధ్య వచ్చే భావోద్వేగ సన్నివేశాలు, క్లైమాక్స్ చూసి కంటతడి పెడుతున్న వీడియోలు ఈ సినిమా ప్రజల హృదయాలను ఎంతలా హత్తుకుందో తెలియజేస్తున్నాయి.

దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ చిత్రంలో తండ్రీకూతుళ్ల మధ్య అనుబంధంతో పాటు అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యం ఉండటంతో కుటుంబ ప్రేక్షకులు, ముఖ్యంగా గ్రామీణ జనం బ్రహ్మరథం పట్టారు. థియేటర్లకు పల్లెల నుంచి ప్రజలు ట్రాక్టర్లలో తరలివచ్చి సినిమా చూడటం విశేషం. బాక్సాఫీస్ వద్ద రూ. 250 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాబట్టి, అత్యధిక ప్రేక్షకుల సంఖ్యను నమోదు చేసిన చిత్రంగా రికార్డు సృష్టించింది.

థియేటర్లలో ఒక క్లాసిక్‌గా నిలిచిన ‘ఇరుముడి’, ఇప్పుడు ఓటీటీ ద్వారా పల్లె వీధుల్లో పండగ వాతావరణాన్ని నింపింది. ఒకప్పుడు ఊరంతా కలిసి సినిమా చూసిన మధుర జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేస్తూ, కేవలం వినోద చిత్రంగానే కాకుండా ఒక సామూహిక వేడుకగా నిలిచిపోయింది.



## కరవులో రైతాంగం.. దోపిడీలో కూటమి ప్రభుత్వం: పేర్ని నాని

**తప్పుడు హామీలతో ప్రజలను నమ్మించి కూటమి అధికారంలోకి వచ్చిందంటూ పేర్ని నాని ధ్వజం**

**సూపర్ సిక్స్ హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని విమర్శ**

**ప్రజల నుంచి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరిక**

విజయవాడ, సింధూరదర్శిని:అధికార పీఠం ఎక్కేందుకు ఊహాజనిత హామీలతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పూర్తిగా పక్కనబెట్టేసిందని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీరు అందక, సరైన ప్రణాళికలు లేక కరవు కోరల్లో చిక్కుకుని రైతాంగం అల్లాడిపోతుంటే... కూటమి నాయకులు మాత్రం పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని దోచుకోవడంలో నిమగ్నమయ్యారని ధ్వజమెత్తారు. గతంలో జగన్ అందించిన పారదర్శక సంక్షేమ పథకాల కంటే మిన్నగా పథకాలు ఇస్తామంటూ ఇచ్చిన ‘సూపర్ సిక్స్’ హామీలు ఇప్పుడు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలు, మోసపూరిత వైఖరిపై నియోజకవర్గాల వారీగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో బాధితులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని గుర్తుచేశారు. ఈ ప్రజాగ్రహం నుంచి తప్పించుకునేందుకే కూటమి నాయకత్వం ప్రతిరోజూ కొత్త నాటకాలకు తెరలేపుతోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజల నుంచి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని పేర్ని నాని హెచ్చరించారు.

# సినిమా న్యూస్

## నా లుక్ కొత్తగా ఉండడానికి కారణం ఈ కథే: కేరళలో నాని 'ప్యారడైజ్' ప్రమోషన్స్

**'ప్యారడైజ్' నా కెరీర్‌లోనే చాలా స్పెషల్ సినిమా అన్న నాని**
**మమ్ముట్టి గారు ఎమోషనల్‌గా ఫోన్ చేశారని వెల్లడి**
**మలయాళ చిత్ర పరిశ్రమ నాణ్యతను ప్రశంసించిన హీరో**
**'ప్యారడైజ్' చిత్రానికి ట్రైలర్ విడుదల చేయడం లేదని స్పష్టం**
**కొత్త ప్రతిభను ప్రోత్సహించడమే నాకు అసలైన అవార్డు అని వ్యాఖ్య**



నేచురల్ స్టార్ నాని తన తాజా చిత్రం 'ప్యారడైజ్' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా కేరళలో పర్యటించారు. సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రెస్‌మీట్‌లో నాని పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన కెరీర్‌లోనే ఇది అత్యంత ప్రత్యేకమైన చిత్రమని, మునుపెన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో కనిపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మలయాళ చిత్ర పరిశ్రమపై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. ఈ చిత్రంలో నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటించగా, సీనియర్ నటుడు మోహన్ బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు.

'ప్యారడైజ్' సినిమా విశేషాల గురించి నాని మాట్లాడుతూ, "ఈ సినిమా ఆర్ట్ ఫిల్మ్, కమర్షియల్ ఫిల్మ్‌లకు సరైన మిశ్రమంలా ఉంటుంది. మలయాళ సినిమాల్లో ఉండే లోతైన భావోద్వేగాలు, తెలుగు ప్రేక్షకులు ఇష్టపడే థియేట్రికల్ మూమెంట్స్ రెండూ ఇందులో ఉంటాయి. నా కెరీర్‌లో ఇప్పటివరకు చేసిన చిత్రాలకు ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. ఇందులో రానెస్, ఇంటెన్సిటీ చాలా ఎక్కువ. నా లుక్ కూడా కొత్తగా ఉండటానికి కారణం ఈ కథే" అని వివరించారు.

ఈ చిత్రానికి 'ఎ' సర్టిఫికేట్ వచ్చే అవకాశం ఉందని, అయితే త్వరలోనే కుటుంబ ప్రేక్షకుల కోసం మంచి సినిమాలు చేస్తానని హామీ ఇచ్చారు. నటుడిగా అన్ని రకాల జానర్లలో నటించాలనుకుంటున్నానని, త్వరలో 'భలే భలే మగాడివోయ్' తరహా సినిమా కూడా చేస్తానని అన్నారు.

ఈ చిత్రానికి ట్రైలర్ విడుదల చేయకపోవడంపై నాని స్పందించారు. "ప్రేక్షకులకు థియేటర్లలోనే పూర్తి సర్‌ప్రైజ్ ఇవ్వాలన్నది మా ఉద్దేశం. అందుకే ట్రైలర్ విడుదల చేయడం లేదు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా జరుగుతున్నాయి. ఈ సినిమాలోని అనేక ఆశ్చర్యకరమైన అంశాలను ప్రేక్షకులు థియేటర్లలోనే అనుభూతి చెందాలి" అని పేర్కొన్నారు.

కేరళతో తనకున్న అనుబంధాన్ని, మలయాళ నటులతో స్నేహాన్ని నాని గుర్తుచేసుకున్నారు. "దుల్కర్ సల్మాన్ నాకు మంచి స్నేహితుడు. ఆయన ఎంచుకునే పాత్రలు నాకెంతో ఇష్టం. ఇక రెండు రోజుల క్రితం మమ్ముట్టి గారు చాలా ఎమోషనల్‌గా ఫోన్ చేశారు. ఆయన ప్రేమకైనా, కోపానికైనా ఫిల్టర్లు ఉండవు. తన మనవళ్లు ఈ సినిమా చూడొద్దని చెప్పానన్నారు" అని నాని వెల్లడించారు. మలయాళ చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడుతూ, "తక్కువ వనరులతో అద్భుతమైన నాణ్యతతో సినిమాలు తీయడంలో వారు ముందుంటారు. వారి నుంచి ప్రతి పరిశ్రమ నేర్చుకోవాల్సింది చాలా ఉంది" అని కొనియాడారు.

సినిమా పరిశ్రమలోకి వచ్చి 18 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ, "నేను పరిచయం చేసిన శ్రీకాంత్ ఓదెల, నాగ్ అశ్విన్ వంటి దర్శకులు తమను తాము నిరూపించుకోవడం గర్వంగా ఉంది. ఎన్ని బ్లాక్‌బస్టర్లు కొట్టినా, కొత్త ప్రతిభను ప్రోత్సహించడమే నా అతిపెద్ద అవార్డుగా భావిస్తాను" అని నాని తన మనసులోని మాటను పంచుకున్నారు.

## ఆ స్టార్ పేరు చెబితే షాకవుతారు: రాధికా ఆప్టే

-కెరీర్ ఆరంభంలో బోల్డ్ పాత్రల వల్లే ఇబ్బందులన్న రాధికా ఆప్టే
-అనవసరంగా ఇంటిమేట్ సీన్ల కోసం ఒత్తిడి చేస్తున్నారని వ్యాఖ్య
-ఆ స్టార్ పేరు చెబితే అందరూ ఆశ్చర్యపోతారని వ్యాఖ్య
-హిట్ కోసం నటీనటుల హద్దులు దాటించడం సరికాదన్న నటి



బాలీవుడ్ నటి రాధికా ఆప్టే చిత్ర పరిశ్రమలో తనకు ఎదురైన కొన్ని ప్రతికూల అనుభవాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కెరీర్ తొలినాళ్లలో కొన్ని బోల్డ్ పాత్రల్లో నటించిన కారణంగా, కథలో ఆవశ్యకత లేకపోయినా కొందరు దర్శకులు, నిర్మాతలు తనను శృంగార సన్నివేశాల్లో నటించమని ఒత్తిడి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

"కథా గమనంతో సంబంధం లేకపోయినా, కేవలం 15 సెకన్ల పాటు ముద్దు సీన్‌ను చిత్రీకరిద్దాం అని చాలా చులకనగా అడుగుతుంటారు. అలాంటి మాటలు విన్నప్పుడు నాకు నవ్వొస్తుంది" అని రాధికా పేర్కొన్నారు. ప్రస్తుతం తాను కథకు అత్యవసరమైతే తప్ప ఇటువంటి సన్నివేశాల్లో నటించడం లేదని, ఆ సన్నివేశం వెనుక ఉన్న సహేతుకమైన కారణాన్ని అడిగి తెలుసుకుంటున్నానని ఆమె స్పష్టం చేశారు.

గతంలో ఓ సందర్భంలో యాక్షన్ సీక్వెన్స్ కోసం చొక్కా గుండీలు విప్పి నటించమన్నారని, ఆ తర్వాత లోదుస్తులతో మాత్రమే చేయాలని కోరారని ఆమె గుర్తుచేసుకున్నారు. ఆ సన్నివేశం ఉద్దేశాన్ని ప్రశ్నించి, చివరకు అందుకు తాను నిరాకరించానని తెలిపారు. అయితే, తనను అలా కోరిన వ్యక్తి పేరు చెబితే అందరూ ఆశ్చర్యపోతారని, చిత్ర పరిశ్రమలో ఆయనకు విశేషమైన గుర్తింపు, ఉన్నత హోదా ఉన్నాయని ఆమె పేర్కొనడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

కేవలం సినిమా విజయం కోసమే నటీనటులు తమ హద్దులు దాటాలని ఒత్తిడి చేయడం ఏమాత్రం సమంజసం కాదని రాధికా అభిప్రాయపడ్డారు.

రాధికా ఆప్టే ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా రానున్న 'లస్ట్ స్టోరీస్ 3' వెబ్ సిరీస్‌లో నటిస్తున్నారు. ఇందులో సిద్ధార్థ్, అదితి రావు హైదరి, విజయ్ వర్మ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'కర్మాఖ్య' (జియో హాట్ స్టార్) మూవీ రివ్యూ!

అభినయ కృష్ణ .. 'అదిరే అభి'గా ప్రేక్షకులకు తెలుసు. 'జబర్దస్త్' వేదిక ద్వారా మంచి పేరు సంపాదించుకున్న ఆర్టిస్టులలో అదిరే అభి ఒకరు. దర్శకుడిగా ఆయన ఇంతకుముందు 'చిరంజీవ' అనే ఒక సినిమా చేశారు. ఆ తరువాత సినిమాగా చేసినదే 'కర్మాఖ్య'. మిస్టీరియస్ థ్రిల్లర్ గా ఆయన చేసిన ఈ సినిమా, జులై 31వ తేదీన థియేటర్లకు వచ్చింది. 'సమైరా' ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమా, ఈ రోజు (సెప్టెంబర్ 18) నుంచి 'జియో హాట్ స్టార్' లో స్ట్రీమింగ్ అవుతోంది.

'కామాఖ్య' (సమైరా) చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోతుంది. వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లో ఉంటూ జాబ్ కోసం ట్రై చేస్తూ ఉంటుంది. 'ప్రవల్లిక' (శరణ్య ప్రదీప్) ఆమె రూమ్మేట్. ఇద్దరి మధ్య మంచి స్నేహం ఉంటుంది. ప్రవల్లిక ఒక ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేస్తూ ఉంటుంది. ఒక రోజున ప్రవల్లికకి ఒక ఫంక్షన్ ఉండటంతో, ఆమె చేయవలసిన ఒక పాలసీ పనిమీద కామాఖ్యను పంపిస్తుంది.

అది 'విశాఖ'లోని సరోజిని (అభిరామి) ప్రభాకర్ (ఆనంద్) ఇల్లు. చనిపోయిన వారి కూతురు 'ప్రజ్ఞ' చేసిన పాలసీ గురించి మాట్లాడటానికి కామాఖ్య వెళుతుంది. వారి కొడుకు సాత్విక్ ( వైష్ణవ్)కి మానసిక స్థితి సరిగ్గా లేదనే విషయం, వెళ్లిన కాసేపటికే కామాఖ్యకి అర్థమవుతుంది. సరోజని దంపతులు ఎంతో ఆత్మీయంగా కామాఖ్యను పలకరిస్తారు. భోజనం చేసి వెళ్లవలసిందేనని పట్టుపడతారు. దాంతో మొహమాటంతో అక్కడ ఆమె భోజనం చేస్తుంది. ఆ వెంటనే ఆమె కళ్లు తిరిగి పడిపోతుంది.

ఆ దంపతులు కామాఖ్యను ఒక గదిలో బంధిస్తారు. 10 నెలల క్రితం చనిపోయిన 'ప్రజ్ఞ' బాడీ ఆ గదిలోనే ఉండటం చూసి కామాఖ్య భయపడిపోతుంది. ఆమెను 'బలి' ఇచ్చి తమ కూతురును బ్రతికించుకోవాలని అనుకుంటున్నట్టుగా సరోజినీ చెప్పడంతో కామాఖ్య భయపడిపోతుంది. అందుకు సంబంధించిన క్షుద్రపూజలు వాళ్లు మొదలుపెడతారు. అప్పుడు కామాఖ్య ఏం చేస్తుంది? ఆమెనే ఎందుకు 'బలి' ఇవ్వాలని అనుకున్నారు? అక్కడి నుంచి ఆమె బయటపడగలుగుతుందా? అనేది మిగతా కథ.

ఆ మధ్య అందరినీ విస్తుపోయేలా చేసే ఒకటి రెండు



సంఘటనలు వెలుగు చూశాయి. మళ్లీ పుడతామనే నమ్మకంతో ఒక కుటుంబం ఆత్మహత్య చేసుకుంటే, చనిపోయిన వ్యక్తిని బ్రతికించడం కోసం మరొకరు నరబలిని ఇవ్వడానికి ప్రయత్నించారు. యథార్థ సంఘటనలను ఆధారంగా చేసుకుని, ఇలాంటి ఒక మూఢ నమ్మకం చుట్టూ అల్లుకున్న కథనే ఇది.

కామాఖ్యాదేవి శక్తిపీఠం .. అక్కడ జరిగే తాంత్రిక పూజలు .. తాంత్రిక పూజలు చేసే ఒక వంశానికి చెందిన కుటుంబం ఆంధ్రకి తరలిరావడం వంటి సన్నివేశాలతో దర్శకుడు ఆరంభంలోనే ఈ కథపై ఆసక్తిని రేకెత్తించే ప్రయత్నం చేశాడు.

ఇక ఆ తరువాత స్నేహితురాలి కోసం, మానసికస్థితి సరిగ్గాలేని ఒక ఫ్యామిలీ మధ్యలోకి కామాఖ్య అమాయకంగా అడుగుపెట్టడం .. అక్కడ చిక్కుబడటం ఆడియన్స్ లో కుతూహలాన్ని పెంచుతుంది.

కామాఖ్యను బలి ఇవ్వడానికి ఆ సైకో ఫ్యామిలీ చేసే హడావిడి .. అక్కడి నుంచి తప్పించుకోవడానికి ఆమె చేసే ప్రయత్నాలు ప్రేక్షకులలో భయాన్ని కలిగిస్తాయి. ఇక్కడే కథకి మరో ట్విస్ట్ యాడ్ అవుతుంది. దాంతో అక్కడి నుంచి కథ మరింత పుంజుకుంటుంది. కథ ప్రీ క్లైమాక్స్ కి చేరుకుంటూ ఉండగా, పోలీస్ ఆఫీసర్ 'తిరుపతి'గా సముద్రఖని ఆ ఇంటివైపుకు వస్తాడు. లంచాలు తీసుకుంటూ ఆడుతూ పాడుతూ తన డ్యూటీ చేసుకునే అతనిని కలుపుకుంటూ కథ క్లైమాక్స్ దిశగా పరుగులు పెడుతుంది.

మొదటి నుంచి చివరి వరకూ 'అభి' ఈ కథను పట్టుగా నడిపించాడనే చెప్పాలి. కథనం ఎక్కడా సడల లేదు. ప్రీ క్లైమాక్స్ .. క్లైమాక్స్ తో ఈ సినిమాకి మరింత బలాన్ని చేకూర్చాడు. సమైరా .. శరణ్య ప్రదీప్ .. సముద్రఖని .. అభిరామి .. ఆనంద్ అనే ఈ ఐదుగురు ఆర్టిస్టులతోనే ఆయన ఈ కథను నడిపించిన తీరు .. వారి పాత్రలను మలచిన విధానం మెప్పిస్తుంది. తక్కువ బడ్జెట్‌లోనే అభి ఒక ఇంట్రెస్టింగ్ కంటెంట్ ను అందించాడని చెప్పాలి. తాంత్రిక పూజలకు సంబంధించిన నేపథ్యానికి 'కామాఖ్యాదేవి' శక్తిపీఠం ప్రస్తావన ఆసక్తికరంగానే అనిపిస్తుంది. అయితే 'కర్మాఖ్య' అనే టైటిల్ మాత్రం పలకడం దగ్గర నుంచి ఇబ్బంది పెడుతుంది. సాధారణ ప్రేక్షకులకు ఈ టైటిల్ కనెక్ట్ అవుతుందని చెప్పలేము. అలా కాకుండా తేలికైనా టైటిల్ మరేదేనా ట్రై చేసి ఉంటే బాగుండేదేమో అనిపిస్తుంది. ఇక ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఫరవాలేదనే చెప్పాలి.

**సినిమా వివరాలు**

సినిమా పేరు: కర్మాఖ్య
జానర్: మిస్టరీ, థ్రిల్లర్
విడుదల తేదీ: 2026-09-19
తారాగణం: సమీరా, సముద్రఖని, అభిరామి, ఆనంద్, శరణ్య ప్రదీప్
దర్శకుడు: అభినయ కృష్ణ
సంగీతం: జ్ఞాని
బ్యానర్: మై ఫ్లిమ్ ప్రొడక్షన్స్
సమీక్ష: పెద్దింటి
కర్మాఖ్య రేటింగ్: 5కి 2.25

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662